Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, జూన్ 3, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## తెలంగాణ ప్రజలకు ముర్ము, మోదీ శుభాకాంక్షలు



ఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ట్విట్టర్ వేదికగా..'రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. యువ రాష్ట్రం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, ఆర్థిక , సాంకేతిక అభివృద్ధి యొక్క శక్తివంతమైన ఆధునిక పర్యావరణ వ్యవస్థను కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు అభివృద్ధి, శ్రేయస్సు మార్గంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా..'రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు. జాతీయ పురోగతికి లెక్కలేనంత కృషి చేసినందుకు ఈ రాష్ట్రం ప్రసిద్ధి చెందింది. గత దశాబ్దంలో రాష్ట్ర ప్రజల 'జీవన సౌలభ్యాన్ని' పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రజలు విజయం, శ్రేయస్సుతో ఆశీర్వదించబడాలి' అని కోరుకుంటున్నట్టు తెలిపారు.



# ఏం చేయాలి?

## కేసీఆర్ అంత్మధనం

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్), గతంలో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్), కేసీఆర్ రాజకీయ విజన్‌కు కేంద్ర బిందువు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ పార్టీ కీలక పాత్ర పోషించింది. 2001లో స్థాపితమైన ఈ పార్టీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను రాజకీయంగా సమీకరించి, 2014లో రాష్ట్ర సాధనను సాకారం చేసింది. కేసీఆర్ బీఆర్ఎస్‌ను గ్రామీణ, పట్టణ ఓటర్లను ఆకర్షించే విధంగా నిర్మించారు. సంక్షేమ పథకాలు, రైతు సమస్యలపై దృష్టి, రాష్ట్రాభివృద్ధి కార్యక్రమాలు దీని బలం. 2022లో టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి, జాతీయ రాజకీయాల్లో పాత్ర పోషించాలనే కేసీఆర్ లక్ష్యం స్పష్టమైంది. అయితే, 2023 ఎన్నికల్లో ఓటమి, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకపోవడం పార్టీకి సవాళ్లను తెచ్చింది.

**హైదరాబాద్, జూన్ 2, (వాయిస్ టుడే)**

తెలంగాణ జాగృతి, కేసీఆర్ కుమార్తె కవిత నేతృత్వంలో, తెలంగాణ సంస్కృతి, ఆకాంక్షలను బలోపేతం చేసే సాంస్కృతిక ఉద్యమం. ఇది కేసీఆర్ రాజకీయ దృష్టికి భావజాల బలాన్ని జోడించింది. తెలంగాణ జాగృతి సాహిత్యం, కళలు, సంప్రదాయాలను పరిరక్షించడం, ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో రాష్ట్ర గుర్తింపును బలపరిచింది. ఇది బీఆర్ఎస్‌కు భావజాల ఆధారాన్ని అందించింది. జాగృతి కార్యక్రమాలు యువత, మహిళలను ఆకర్షించడంలో కీలకంగా ఉన్నాయి. అయితే, కవిత రాజకీయ పరిణామాలు, ఇటీవలి ఆరోపణలు ఈ సంస్థ ప్రభావాన్ని కొంత దెబ్బతీశాయి.కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), కేసీఆర్ కుమారుడిగా, బీఆర్ఎస్‌లో రెండవ అతి ముఖ్యమైన నాయకుడిగా ఉన్నారు. ఆయనను 'మూడో కన్ను'గా పేర్కొనడం ఆయన వ్యూహాత్మక దృష్టి, ఆధునిక రాజకీయ సాంకేతికతలో నైపుణ్యాన్ని సూచిస్తుంది. కేటీఆర్ బీఆర్ఎస్‌లో యువ నాయకుడిగా, సామాజిక మాధ్యమాలను వినియోగించడంలో, పార్టీ సందేశాన్ని ఆధునిక ఓటర్లకు చేరవేయడంలో నైపుణ్యం కనబరిచారు. ఐటీ, పరిశ్రమల మంత్రిగా హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ హబ్‌గా మార్చడంలో ఆయన పాత్ర గణనీయం. కేటీఆర్ పార్టీలో ఆధునికీకరణకు, యువతను ఆకర్షించడానికి కృషి చేస్తున్నారు. ఆయన సోషల్ మీడియా వేదికల్లో చురుకైన ఉనికి, ప్రతిపక్షాలపై సమర్థవంతమైన విమర్శలు బీఆర్ఎస్‌కు కొత్త ఊపును తెచ్చాయి. అయితే 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత, కేటీఆర్‌పై పార్టీని పునరుద్ధరించే బాధ్యత ఉంది. ప్రతిపక్షంలో ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం, పార్టీ క్యాడర్‌ను ఏకతాటిపైకి తీసుకొచ్చే సవాల్ ఆయన ముందుంది.కేసీఆర్ రాజకీయ వ్యూహం బీఆర్ఎస్ (రాజకీయ శక్తి), జాగృతి (సాంస్కృతిక బలం), కేటీఆర్ (వ్యూహాత్మక ఆధునిక దృష్టి) కలయికతో బలపడింది. ఈ మూడు అంశాలు కేసీఆర్ నాయకత్వానికి సమగ్రతను అందిస్తాయి.: కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ స్థానిక సమస్యలను జాతీయ స్థాయిలో లేవనెత్తడం, జాగృతి ద్వారా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేయడం, కేటీఆర్ ద్వారా ఆధునిక రాజకీయ సాంకేతికతలను వినియోగించడం ఈ వ్యూహం బలాలు. 2023 ఎన్నికల ఓటమి, జాతీయ స్థాయిలో పార్టీ విస్తరణలో ఆటంకాలు, కవితపై ఆరోపణలు వంటివి బీఆర్ఎస్‌కు సవాళ్లుగా ఉన్నాయి. కేటీఆర్ ఈ సవాళ్లను అధిగమించి, పార్టీని మళ్లీ బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.



## పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### ::: హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### ::: ముఖ్య అతిథిగా హాజరైన జపాన్ లోని కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సాయుధ బలగాల గౌరవ వందనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వీకరించారు. సోమవారం పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన కార్యక్రమానికి జపాన్ లోని కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ ముఖ్య అతిథిగా హజరయ్యారు. సీఎం మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు-యువకులు, ఉద్యోగులు-మహిళలు, మేధావులు, కవులు-కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణ ఏర్పాటులో బీజేపీదే కీలక పాత్ర

### కాంగ్రెస్, బీఆర్ఎస్లు ప్రజలను వంచించాయి: ఈటల రాజేందర్



హైదరాబాద్, జూన్ 2 : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీది కీలక పాత్ర అని, కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజల ఆకాంక్షలను వమ్ము చేశాయని బీజేపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మూడు తరాల ఉద్యమ ఫలితంగా, వేలాది మంది బలిదానాల తర్వాత తెలంగాణ ఏర్పడిందని, ఆ త్యాగాలను ఈ పార్టీలు మర్చిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ, "69 ఉద్యమంలో 369 మంది విద్యార్థులను బలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు తెలంగాణ ఇచ్చింది మేమేనని చెప్పుకోవడం సిగ్గుచేటు" అని విమర్శించారు. నిజంగా ఇచ్చే ఉద్దేశం ఉంటే 69లోనే తెలంగాణ ఏర్పడేదని అన్నారు. కాకినాడ తీర్మానంతో బీజేపీ రెండు రాష్ట్రాల సిద్ధాంతానికి జీవం పోసిందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, "తెలంగాణ చిన్నమ్మ" సుష్మా స్వరాజ్ తెలంగాణ యువతకు, విద్యార్థులకు అండగా నిలిచారని, "బిడ్డలారా మీరు చావకండి, మేం ఉన్నాం" అని భరోసా ఇచ్చారని ఈటల గుర్తు చేసుకున్నారు. పార్లమెంట్లో బీజేపీ తెలంగాణకు మద్దతుగా నిలబడిందని, రాజ్నాథ్ సింగ్ నాయకత్వంలో రెండు రాష్ట్రాలు కావాల్సిందేనని స్పష్టం చేసిందని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసం వేలాది మంది పిల్లలు ప్రాణాలర్పించారని, కానీ ఆ త్యాగాలకు విలువ లేకుండా పోయిందని

(మిగతా 2వ పేజీలో)

## ఒంటరిగానే ఎన్నికల్లో పోటీ

### ::: మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్, జూన్ 2, (వాయిస్ టుడే) : బిఆర్ఎస్ పార్టీ బీజేపీతో పొత్తు పెట్టుకుందేని, కాషాయం పార్టీలో విలీనం అవుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై మరోసారి క్లారిటీ వచ్చింది. బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోదని, రాబోయే ఎన్నికల్లో ఒంటరిగానే బిఆర్ఎస్ పోటీ చేస్తుందిని తెలంగాణ మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఎన్నికలు జరిగితే 100 సీట్లతో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇచ్చినట్లు ఆధారాలు చూపిస్తే రాజీనామా చేస్తా అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సవాల్ విసిరారు. సుప్రీంకోర్టుకు వెళ్లి అయిన ఏపీకి సంబంధించిన బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటాం. తెలంగాణ బిజెపి ఎంపీలకు రాష్ట్ర ప్రయోజనాలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకోవాలి. బిఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్ లో పేర్లు రాసుకుంటాము. ఇప్పుడు చెలరేగిపోతున్న పోలిస్, ఇతర అధికారులను హెచ్చరిస్తున్నాం. వచ్చే ఎన్నికల్లో రాబోయేది మా ప్రభుత్వమే అన్నారు. హరీష్ రావు12 వేల కోట్లను రేవంత్ రెడ్డి కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని ఆరోపించారు. ఆయనకు సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ , ఒక కార్పొరేషన్ చైర్మన్ మిల్లీ మ్యాగీ తో అసభ్యకరంగా ప్రవర్తించారనీ వార్తలు వస్తున్నాయి. కనుక వెంటనే సీసీ ఫుటేజ్ రిలీజ్ చేసి, ఆ ఆరోపణలు నిజమైతే వారి పైన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం అంబేత్కర్ పేరు పెట్టిన కారణంగానే మీరు పోలిస్ కమాండ్ కంట్రోల్ లో సమీక్షలు చేస్తున్నారా అని రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు.మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఆయన కూతురు, పార్టీ ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ లీక్ కావడంతో గులాబీ పార్టీలో విభేదాలు వెలుగుచూశాయి. తాను జైల్లో ఉన్న సమయంలో బీజేపీతో పొత్తు పెట్టుకునేందుకు, లేక విలీనం గురించి బీఆర్ఎస్ పెద్దలు ఆలోచించగా.. తాను వారి ప్రతిపాదనలు అడ్డుకున్నట్లు కవిత చెప్పారు. బీఆర్ఎస్ ఎప్పటికీ ఒంటరిగా ఉండాలని, కేసీఆర్ దేవుడని ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయని ఆమె చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపాయి. కేసీఆర్ కు నోటీసులు వస్తే, ఆయనపై తీవ్ర ఆరోపణలు కాంగ్రెస్ చేస్తుంటే,

(మిగతా 2వ పేజీలో)

## బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందే

### తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చింది బీజేపీయే: కిషన్ రెడ్డి



హైదరాబాద్, జూన్ 2 : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను రెండు పార్టీలూ నీరుగార్చాయని, రాష్ట్రాన్ని దోచుకోవడంలో దొందూ దొందేనని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ఏర్పాటులో బీజేపీ కీలక పాత్ర పోషించిందని, నీతి, నిజాయితీలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సత్తా ప్రధాని మోదీ నాయకత్వంలోని బీజేపీకి మాత్రమే ఉందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో కిషన్ రెడ్డి ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమంలో 1200 మందికి పైగా ఆత్మబలిదానాలు చేసుకున్నారని, వారి త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "నీళ్లు, నిధులు, నియామకాలు" అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్, వాటిని తెలంగాణ ప్రజలకు కాకుండా తమ కుటుంబానికి, పార్టీ నాయకులకు పంచిపెట్టిందని ఆరోపించారు. "బంగారు తెలంగాణ కాలేదు కానీ, కేసీఆర్ కుటుంబం మాత్రం బంగారమైంది" అని ఎద్దేవా చేశారు. రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే నడుస్తోందని, పాలనలో ఎలాంటి మార్పు లేదని దుయ్యబట్టారు. "నిన్న కేసీఆర్ తెలంగాణ పాలిట దెయ్యం అన్న సోనియా గాంధీ, ఇవాళ రేవంత్ రెడ్డికి దేవత అయ్యారు. ఇది ప్రజలను మోసం చేయడం కాదా?" అని ప్రశ్నించారు. దోపిడీలో, దగా చేయడంలో రెండు పార్టీల మధ్య తేడా లేదని, అందుకే ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం బీజేపీ చిత్తశుద్ధితో పోరాడిందని, పార్లమెంటులో తెలంగాణకు మద్దతుగా నిలిచిందని గుర్తుచేశారు. అనేక రాష్ట్రాలలో బీజేపీ ప్రభుత్వాలు మూడోసారి, నాలుగోసారి అధికారంలోకి వస్తున్నాయంటే, దానికి కారణం అంకితభావంతో, నీతి నిజాయితీలతో పనిచేయడమేనని అన్నారు. "తెలంగాణ అభివృద్ధి బాధ్యతను నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో బీజేపీ తీసుకుంటుంది. సకల జనుల ఆకాంక్షలను నెరవేరుస్తాం. తెలంగాణ అమరవీరుల త్యాగాలను వృథా కానివ్వం" అని హామీ ఇచ్చారు. ఈ రెండు అవినీతి పార్టీలను పాతరేసి, బీజేపీ జెండా ఎగరేయాల్సిన సమయం ఆసన్నమైందని ప్రజలకు పిలుపునిచ్చారు.

వాయిస్ టుడే

మంగళవారం,
జూన్ 3, 2025

# పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. స్వేచ్ఛ,సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలామని అన్నారు. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలామహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్ లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశాంమని అన్నారు. రాష్ట్రానికి రైతే వెన్నెముక. అందుకే రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం. కేవలం ఎనిమిది నెలల్లో 25లక్షల, 35వేల,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు రుణమాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం. రూ.15,333 కోట్లతో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.12వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నామని అన్నారు. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి–2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూ హక్కుల రికార్డులు పక్కాగా నిర్వహించి, భూ యజమానులకు భరోసా కల్పిస్తున్నాం. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. యువతే మన భవిష్యత్తు... అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన16నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించాం. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించాం. అంతర్జాతీయ పెట్టుబడులు రావడంతో ప్రైవేట్ రంగంలో లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. వైద్యరంగంలో, పోలీస్, నీటిపారుదల, సింగరేణి కాలరీస్, ఇలా వివిధ రంగాలలో ఖాళీలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్నామని అన్నారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాల్లో ప్రక్షాళనకు విప్లవాత్మక చర్యలు తీసుకున్నాం. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని మేం విశ్వసించాం. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలల్లో విద్య ప్రమాణాలు పెంచేందుకు విద్యా కమిషన్ ను నియమించాం. మెరుగైన విద్య వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని కమిషన్ ను ఆదేశించాం. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీ స్కూల్ విధానం తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నాం. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్ లో మెస్ చార్జీల సమస్యను పరిష్కరించాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా డైట్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో చదువుకునేలా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. తొలి దశలో రూ.11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టమని



అన్నారు. రాష్ట్రంలోని ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఇందుకోసం 30 ఎకరాల్లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలను నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు. బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే నిర్ణయం తీసుకున్నాం. శాసనసభ,శాసన మండలిలో బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించుకున్నాం. తెలంగాణ బాటలోనే కేంద్ర ప్రభుత్వం జనగణలోకులగణన చేపట్టేందుకు సిద్ధమైంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఉపకులాలవర్గీకరణపై మా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. ఎస్సీ ఉప కులాను మూడు గ్రూపులుగా విభజించి చట్టబద్దత కల్పించాం.ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 4 ను తెలంగాణ సోషల్ జస్టిస్ డే గా జరపాలని నిర్ణయించామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీని నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఏఐ సిటీ, స్పోర్ట్స్ సిటీ, ఫార్మా సిటీలతో పాటు లైఫ్ సైన్సెస్, హెల్త్ సిటీలను ఏర్పాటు చేస్తాం. ఇందుకోసం ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేశామని అన్నారు. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్ గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని అన్నారు.

# ప్రజల ఆకాంక్షలు తీర్చేపని చేపట్టాం : రేవంత్

హైదరాబాద్, జూన్ 2, వాయిస్ టుడే : విద్యార్థులు, యువకులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు నేడు, నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డిశుభాకాంక్షలు తెలియజేశారు. గత పదేళ్లలో గాడితప్పిన వ్యవస్థలను గాడిన పెట్టాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ప్రజా ఆకాంక్షల్ని నెరవేర్చడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే చర్యలు చేపట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత తమపై ఉందని, ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్సిటీలకు వీసీలను నియమించాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, HRC సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నాం' అన్నారు. 'కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పం తీసుకున్నాం. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. అదానీ, అంబానీలతో పోటీ పడేలామహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. వారి ఉత్పత్తులను విక్రయించేందుకు హైటెక్ సిటీ పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని చూస్తున్నాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూ ఆర్ కోడ్ తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేయాలని నిర్ణయించాం. వారికి ప్రతీ సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ వివరాలతో పాటు పూర్తి వివరాలను ఆ కార్డులో పొందుపరుస్తాం. రైతు




సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది. రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం. కేవలం ఎనిమిది నెలల్లో 25లక్షల, 35వేల,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు రుణమాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం. రూ.15,333 కోట్లతో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.12వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నాం. వరి ధాన్యానికి మద్ధతు ధరతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. దీంతో 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచింది. పెరిగిన ధాన్యం ఉత్పత్తికి తగినట్టుగా రాష్ట్రవ్యాప్తంగా 8వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి–2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూ హక్కుల రికార్డులు పక్కాగా నిర్వహించి, భూ యజమానులకు భరోసా కల్పిస్తున్నాం. అధికారంలోకి వచ్చిన16నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించాం. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించాం. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తాం.మెరుగైన విద్య వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని కమిషన్ ను ఆదేశించాం. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్ లో మెస్ చార్జీల సమస్యను పరిష్కరించాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా డైట్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో చదువుకునేలా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. తొలి దశలో రూ.11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టాం. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకువస్తున్నాం. 30 ఎకరాల్లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలను నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం.

### రిజర్వేషన్లు, కుల గణన

బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాలలో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం. శాస్త్రీయంగా కులగణన నిర్వహించి బీసీల లెక్క 50.36 శాతంగా తేల్చాం. బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతున్నాం.

### ఉద్యమ ప్రముఖులకు నగదు పురస్కారం

హైదరాబాద్: తెలంగాణ ప్రజాపోరాటానికి స్ఫూర్తిని అందించిన 9 మంది ప్రముఖులకు సిఎం రేవంత్‌రెడ్డి కోటి రూపాయల నగదును అందచేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం వారు చేసిన పోరాట స్ఫూర్తికి గుర్తుగా ఆయన ఈ బహుమతిని అందించారు. గత సంవత్సరంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా తెలంగాణ ప్రజాపోరాటానికి స్ఫూర్తిని అందించిన ప్రముఖులకు ఈ నగదు బహుమతిని అందచేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే గత సంవత్సరం ఇచ్చిన హామీ నేపథ్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వారికి కోటి రూపాయల చెక్కును అందించి వారి సేవలను సిఎం రేవంత్ కొనియాడారు. అయితే వారి తరపున కొందరు వారి కుటుంబాలు ఈ చెక్కులను అందుకున్నాయి.

మొదటిపేజీ తరువాయి)

## తెలంగాణ ఏర్పాటులో బీజేపీదే కీలక పాత్ర

ఆవేదన వ్యక్తం చేశారు. "తెలంగాణ కుక్కలు చింపిన విస్తర కాదు, గొప్ప రాష్ట్రంగా ఏర్పడే ఆస్కారం ఉంది" అని తాము పోరాడామని గుర్తు చేశారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కంటే తక్కువ జనాభా ఉన్నప్పటికీ, తెలంగాణ రిచెస్ట్ స్టేట్గా ఉందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దానిని తిరోగమనంలోకి తీసుకెళ్తోందని విమర్శించారు. బీజేపీ నాయకత్వంలో, మోదీ అండదండలతో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తిస్తున్నారని అన్నారు. యావత్ తెలంగాణ సమాజం మార్పు కోరుకుంటోందని, భారతీయ జనతా పార్టీ తప్ప మరో మార్గం లేదని ప్రజలు భావిస్తున్నారని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## ఒంటరిగానే ఎన్నికల్లో పోటీ

బీజేపీ చేస్తున్నా గులాబీ శ్రేణులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు.కవిత లేఖ లీక్ కావడం మొదలు తెలంగాణ జాగృతిని ఆమె యాక్టివ్ చేశారు. ఇకనుంచి కేసీఆర్ కు బీఆర్ఎస్ తో పాటు జాగృతి రెండు కళ్లు అని కవిత అనడం మరిన్ని అనుమానాలకు కారణమైంది. కవిత సొంత సొంపటి దిశగా అడుగులు వేస్తుంటే కేసీఆర్ మౌనంగా ఉన్నారని వినిపిస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్‌కు లేఖలు రాసే స్వేచ్ఛ పార్టీలో అందరికీ ఉందని, తమది ప్రజాస్వామ్య పార్టీ అని కేటీఆర్ ఇటీవల చెప్పారు. అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు బయటకు రావడం మంచిది కాదన్నారు. ఆ తరువాత ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు వెళ్లి కేసీఆర్ తో కేటీఆర్ భేటీ అయ్యారు. పార్టీ నేతలెవరూ కవిత వ్యాఖ్యలపై తొందరపడి స్పందించకూడదు అన్నారు.



## 11న విచారణకు వస్తా

హైదరాబాద్, జూన్ 2, వాయిస్ టుడే : ళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కమిషన్ బ్యారేజ్ డిజైన్, నిర్మాణం, క్వాలిటీపై దర్యాప్తు చేసింది. పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులను విచారించింది. వీరంతా సీఎం సమక్షంలోనే నిర్ణయాలు జరిగాయని తెలపడంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారు అధికారులు.. మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీష్‌రావుకు కూడా జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసింది. వీరితో పాటు గతంలో కేసీఆర్ కేబినెట్‌లో ఆర్థికశాఖ మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్‌కు కూడా సమన్లు ఇచ్చింది. జూన్ 5న కేసీఆర్, జూన్ 6న హరీశ్‌రావు, జూన్ 9న ఈటల రాజేందర్ విచారణకు హాజరుకావాలని నోటీసులలో వెల్లడించింది.అయితే, జూన్ ఐదో తేదీకి బదులు 11న విచారణకు హాజరవుతానని కేసీఆర్ చెప్పారు. కేసీఆర్ విజ్ఞప్తి మేరకు కమిషన్ విచారణ తేదీని మార్చింది. దీంతో కేసీఆర్ ఈనెల 11న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరుకానున్నారు. కాగా.. కేసీఆర్‌కు నోటీసులివ్వడంపై బీఆర్ఎస్ నేతలు ఫైర్ అవుతున్నారు. కక్షపూరిత చర్యల్లో భాగంగానే కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటూ పేర్కొంటున్నారు.



## నోటీస్ కాదు.. నన్ను సస్పెండ్ చేయండి: ఎమ్మెల్యే రాజాసింగ్

హైదరాబాద్: ఇటీవల కాలంలో బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై పెదవి విరుస్తూ వస్తున్న గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్.. మరోసారి తన అసంతృప్తి వెళ్లగక్కారు. ప్రధానంగా నిన్న(ఆదివారం) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వర్క్ షాపుకు రాజాసింగ్ దూరంగా ఉన్నారు. పలువురు నేతలు ఈ వర్క్ షాపుకు దూరం కాగా, అందులో రాజాసింగ్ కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో రాజాసింగ్‌కు పార్టీ అధిష్టానం నోటీసులు ఇవ్వబోతుందనే వార్త మీడియాలో చక్కర్లు కొడుతోంది. ప్రధానంగా దీనిపై స్పందించిన రాజాసింగ్.. ' మీడియాలో ఒక వార్త నడుస్తుంది, రాజాసింగ్‌కు నోటీస్ ఇవ్వడానికి పార్టీ ప్లాన్ చేస్తోందనే చర్చ తెరపైకి వచ్చింది. ఒకవేళ అదే నిజమైతే నోటీస్ కాదు.. ఏకంగా నన్ను సస్పెండ్ చేయండి' అంటూ రాజాసింగ్ సంచలన ప్రకటన చేశారు. అదే సమయంలో కొన్ని అనుచిత వ్యాఖ్యలు కూడా చేశారు రాజాసింగ్. ఒకవేళ నన్ను సస్పెండ్ చేస్తే అప్పుడు అందరి జాతకం బయటపెడతా. ఎవరి వల్ల పార్టీకి నష్టం జరిగింది అనే నిజం చెప్పి అందరి జాతకం ప్రజలు ముందు పెడతా' అని రాజాసింగ్ పేర్కొన్నారు. ఇదిలా ఉంచితే, గత కొంతకాలంగా బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై రాజాసింగ్ గుర్రుగా ఉన్నారు. పార్టీకి అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్.. రాజాసింగ్ వద్దకు వెళ్లి రాజీ చేసే యత్నం చేశారు. పార్టీ అభివృద్ధి కలిసి నడవాలని రాజాసింగ్‌కు సూచించారు. ఆ సమయంలో బండి సంజయ్‌తో జరిగిన సఫలం అయినట్లు కనిపించినా తాజా ఎపిసోడ్‌తో రాజాసింగ్ మళ్లీ వార్తల్లోకి వచ్చారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వంతో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమైనట్లు ఆయన తాజా వ్యాఖ్యల్ని బట్టి తెలుస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# దశాబ్దాల పోరాటానికి ఫలితం ప్రత్యేక తెలంగాణ

### దశాబ్ది కాలంలో అభివృద్ధికి ప్రతీకగా పటాన్చెరు

### తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : దశాబ్దాల కాలపు ప్రజల పోరాట ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటని, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.. ప్రతి ఒక్కరి భాగస్వామ్యం.. తోడ్పాటుతో పటాన్చెరు నియోజకవర్గాన్ని. అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు..

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం, మార్కెట్ కమిటీ కార్యాలయం, ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణల కార్యక్రమానికి ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం తొలిదశ పోరాటం బీజం వేయగా.. మలిదశ పోరాటంలో. సబ్బండ వర్గాలు ఒక్క తాటిపై నిలిచి సుదీర్ఘ స్వప్నాన్ని సాకారం చేసుకున్న మరుపు రాని రోజు అన్నారు.

పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రతి కుటుంబానికి ఆర్థిక స్వావలంబనను అందించడం జరిగిందని తెలిపారు. విద్యా వైద్యరంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించడంతోపాటు ప్రతి విద్యార్థికి ఉచితంగా కేజీ నుండి పేజీ వరకు విద్యను అందించడం జరిగిందని తెలిపారు.

ప్రజలందరి సహాయ సహకారాలతో రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ సపనా దేవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, బల్దియా డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎమ్మార్వో రంగారావు, ఎంపీడీవో యాదగిరి, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఉప్పల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

### :- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ డివిజన్ పరిధిలోని కమాన్ వద్ద అలాగే చిలుకా నగర్ డివిజన్ పరిధిలోని పిస్తా హౌస్ వద్ద జాతీయ జెండా తో పాటు బిఆర్ఎస్ పార్టీ జెండాను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లు ఆవిష్కరించారు. అలాగే ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో డిసీ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పదేండ్లలో యాభై ఏండ్ల అభివృద్ధి చేసి చూపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఐదేండ్లు వెనక్కి తీసుకుపోయిందన్నారు. రైతులు శ్రమించి పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వాళ్ళ కాంగ్రెస్ పాలనలో రైతులకు మిగిలింది కన్నీళ్లే. 420 హామీలు ,ఆరు గ్యారెంటీల పేరుతో అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు . అన్ని రంగాల్లోనూ కాంగ్రెస్ వైఫల్యం చెందింది. ఎన్నికల ముందు ఒకమాట,ఎన్నికల తరువాత ఒకమాట ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయమని అడిగితె ముఖ్యమంత్రే ఏ ఊరికిపోతే ఆ ఊరి దేవుడిపై ఒట్టు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో చెప్పారు కానీ ఏమి చేయలేక పోయారని, పదేండ్ల మోడీ పాలనలో దేశంకు , తెలంగాణ రాష్టానికి చేసింది ఏమి లేదు తెలంగాణ నేలపై విషం చిమ్మడం ,తెలంగాణ కు సాగు నీటి ప్రాజెక్టు కు జాతీయ హోదా ఇవ్వలేదని, ఒక నవోదయ , ఒక మెడికల్ కాలేజ్ ఇవ్వలేదన్నారు. నిత్యావసర ధరలు,పెట్రోల్ , డీసెల్ ధరలు పెంచుతూ, ప్రభుత్వ సంస్థలను ప్రవేటీకరణ చేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నారు. ఎప్పటికైనా ప్రజల పక్షాన నిలబడేది బీఆర్ఎస్ పార్టీయే .ఎప్పటికైనా తెలంగాణ ప్రయోజనాలు కాపాడేది బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణ రాష్టానికి బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సోనియమ్మ దయతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

### - ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- సోనియమ్మ దయ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని ఉప్పల్లో తెలంగాణ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్రంను ఇచ్చిన ఘనత సోనియమ్మకు, తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతాయన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీకి ఎప్పటికీ కృతజులుగా ఉండాలన్నారు. సోమవారం ఉప్పల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఉప్పల్ లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పరమేశ్వర్రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ,రామంతాపూర్,హబ్సిగూడ,చిలకనగర్ నాచారం డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్,రఫీక్,రాజేష్ ముదిరాజ్,విజయ్ కుమార్,బండారి శ్రీకాంత్ గౌడ్ మరియు ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్,ఎస్,సి సెల్,బీసీ సెల్,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




కుత్బుల్లాపూర్ జూన్ 2(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ చితారమ్మ దేవి నగర్ లో ఉన్న శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరియు శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ ఫౌండర్ మరియు చైర్మన్ సొంటిరెడ్డి పున్నా రెడ్డి ఈ కార్యక్రమాన్ని జండా వందనం తో ప్రారంభించగా ఉపాధ్యాయ బృందం తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూల మాలలతో గౌరవ వందనం సమర్పించి తెలంగాణ రాష్ట గీతాలాపనతో ముగించారు.



## బహుదూర్పల్లిలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఆవిష్కరించిన హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, జూన్ 2(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ లోని బహుదూర్ పల్లి చౌరస్తాలో మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతు ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై పని చేయాలన్నారు. ఈ యువ రాష్ట్రం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, ఆర్థిక మరియు సాంకేతిక అభివృద్ధి తాలూకు శక్తివంతమైన ఆధునిక పర్యావరణ వ్యవస్థను కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతి, శ్రేయస్సు మార్గంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ జయరామ్, మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అవిజే జేమ్స్, బొంగునూరు కిషోర్ రెడ్డి, సక్కడి రంగయ్య, కృష్ణమూర్తి, పరశురామ్ గౌడ్, వేణు కుమార్, కరోల్ల సదానందం, జక్కుల మల్లేష్ యాదవ్, పోలీస్ జివెందర్ రెడ్డి, బెంబిడి మల్ల రెడ్డి, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, నాగభూషణం, ధర్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, ఎండి లయక్, గణేష్, పెరిక శివ, పండరి, సంతోష్ ముదిరాజ్, సోమన్న శ్రీధర్ రెడ్డి, ఎండి జాకీర్, బేకు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షురాలు స్వాతి, సుజాత యాదవ్ మరియు కార్యకర్తలు భారీ ఎత్తున్న పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఎగరవేసిన మధుర నగర్ ఇన్స్పెక్టర్



జూబ్లీహిల్స్ 02 జూన్ (వాయిస్ టుడే): మధుర నగర్ పోలీస్ పోలీస్ స్టేషన్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మధుర నగర్ పోలీస్ స్టేషన్ లోని పోలీస్ సిబ్బందితో కలిసి జాతీయ జెండా ఎగురవేసిన మధుర నగర్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండానుఎగరవేసిన ముద్దం నరసింహ యాదవ్



కంటోన్మెంట్: జూన్ 2 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బోయిన్పల్లి లో బిఆర్ఎస్ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో బోయిన్పల్లి కూడలి వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంఆవిర్భవించి పదిసంవత్సరాలు పూర్తయిననేపథ్యంలో గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు గొప్పగా సాగాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాటం కొనసాగుతుందని కాంగ్రెస్ కు చురకలాంటించారు

అనంతరం ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జంగయ్య మామ, డిజైన్ అధ్యక్షుడు ఇర్ఫాన్ బాయ్, జనరల్ సెక్రెటరీ హరినాథ్, గడ్డం నరసింగరావు, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, పోచయ్య, పిట్ల రాజు, చందర్, కోమటి బాలరాజ్, నాగేష్, మక్కల సత్యనారాయణ, మక్కల అశోక్, చిన్న,అశోక్, మల్లేష్ యాదవ్, జెకె షర్పు, సోఫీ, ఖాదర్, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు ఉదయ్ రాణి, సరోజ, ఉమా, రాజకుమారి పద్మాదేవి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బాటసింగారం పండ్ల మార్కెట్లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎల్బీనగర్, వాయిస్ టుడే: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. అమరుల ఆశయ సాధన కోసం అందరం తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో పునరంకితమవుదామని చిలుక మధు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సిహెచ్.భాస్కర చారి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్.శ్రీనివాస్, పాలకవర్గం సభ్యులు అంజయ్య, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్త, ఇబ్రహీం, ఉద్యోగులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## ఈటలపై జగ్గారెడ్డి అహంకార వ్యాఖ్యలు సరికాదు

### :- బీజేపీ రాష్ట్ర నాయకులు సిలివేరు శంకర్ ప్రజాపతి

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగ్గా రెడ్డి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పై అసభ్యకరమైన వ్యాఖ్యలు సరికాదు... సిల్వేర్ శంకర్**




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- అనుక్షణం పేదల సంక్షేమం కోసం, నిస్సహాయుల భరోసా కోసం వారి పక్షాన నిలిచి పోరాటం చేస్తున్న ప్రజానాయకుడు రాజేందర్ ప్రభుత్వాన్ని వారి యంత్రంగాన్ని ప్రశ్నిస్తున్న విధానాన్ని జీర్ణించుకోలేక తీవ్ర స్థాయిలో వారిని దూషించడం మంచి పద్ధతి కాదని బీజేపీ రాష్ట్ర నాయకులు సిలివేరు శంకర్ ప్రజాపతి అన్నారు. మల్కాజ్గిరి ఎంపీ రాజేందర్ ని నిందించే ముందు జగ్గా రెడ్డి గతంలో రేవంత్ రెడ్డి ని ఎన్ని రకాలుగా దూషించారో పరిశీలించుకోవాలన్నారు. నేనే ముఖ్య మంత్రిని అవుతాను అని స్వయంగా ప్రకటించుకున్న జగ్గా రెడ్డి, బీజేపీ లో ఈటల పదవి బాధ్యతల గురించి ప్రస్తావించడం హాస్యాస్పదమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలెంతో చెప్పేందుకు ప్రెస్ మీట్ పెట్టలేక ఈటల రాజేందర్ గురించి ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి వారిని వ్యక్తిగతంగా దూషించి దాని ద్వారా లబ్దిపొందాలనుకోవడం జగ్గా రెడ్డి రాజకీయ అసహనాన్ని తెలియజేస్తుందన్నారు. రాజకీయాలలో వ్యక్తిగత దూషణలు తగ్గించుకొని ప్రజల సమస్యల సాధనపై, ప్రజల సంక్షేమం పై దృష్టిపెడితే బాగుంటుందన్నారు. ప్రజలు మీ గురించి బాగా తెలిసే మిమ్ములను తిరస్కరించారన్న సంగతి మారిపోవద్దన్నారు. జగ్గారెడ్డి మాట్లాడే విధానం మార్చుకోకుండా మా వ్యాఖ్యలు మా విధానం ఇలాగే ఉంటుందని మొండిగా, మూర?ంగా, అహంకారంతో వ్యవహరిస్తే ప్రజలే బుద్ధి చెప్పేరోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన అన్నారు.



## గాజులరామారం డివిజన్ సమస్యలపై ఎంపీ ఈటెలకు వినతి

### కార్పొరేటర్ రావుల శేషగిరి నేతృత్వంలో బీజేపీ నాయకుల వినతిపత్రాల సమర్పణ

కుత్బుల్లాపూర్ జూన్ 2(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ ఈటెల రాజేందర్ కలిసి డివిజన్ సమస్యలపై వినతి పత్రాలు అందజేసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి మరియు వారితోపాటుబీజేపీ నాయకులు,గిరి వర్ధన్ రెడ్డి, శేఖర్ యాదవ్ మరియు బిజెపి డివిజన్ నాయకులు.




## 14 ఏళ్ళు అలుపెరుగని పోరాటంతో ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యులు సాధించిన రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం

### మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ జూన్ 2(వాయిస్ టుడే) మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల జాతీయ పతాకాన్ని బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు జూన్ 2వ తేదీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గౌరవనీయులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారంగ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జాతీయ పతాకమును బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. సీనియర్ నాయకులు కార్యకర్తలతో స్వీట్లు తినిపించుకొని ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ రాష్ట్ర ఆవిర్బావ దినోత్సవ సందర్బంగా

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో

కుత్బుల్లాపూర్ జూన్ 2(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ గ్రామం బీజేపీ కార్పొరేటర్ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొని తదుపరి అయోధ్య నగర్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్ కమిటీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి ,బలవంత్ రెడ్డి ,వీరారెడ్డి ,పెద్ది మల్లేశం ,మురళి ,నాగేష్ ,నార్లకంటి ప్రతాప్ ,పెద్దింటి సాయిలు ,చిత్తారి ,పద్మా రెడ్డి, వాని,అంజయ్య,వీరేశం,సింహాద్రి,పాపయ్య,క్రాంతి,మహేష్,శ్రవణ్,మూర్తి,ఈశ్వర్,శివ తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు. చేసిన తెలంగాణ రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ రంగాల వెల్డింగ్ కార్మికుల ట్రేడ్ యూనియన్ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. కార్మిక రంగం నేపథ్యం నుండి వచ్చిన తాను అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లోనూ అసంఘటితరంగా కార్మికులకు తగు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. హాజరైన రుద్రారం పీఏసీ చైర్మన్ పాండు, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, ఇస్నాపూర్ మాజీ సర్పంచులు శ్రీశైలం, వెంకట్ రెడ్డి, కృష్ణ యాదవ్, గోపాల్, సీనియర్ నాయకులు మేరాజ్ ఖాన్, బండరాజు, రామకృష్ణ, సంఘం అధ్యక్షులు చిన్నారావు, వెల్డింగ్ కార్మికుల ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు డప్పు రాజు, ప్రధాన కార్యదర్శి బొక్క జబ్బర్ భాష, కోశాధికారి రాజేందర్ రెడ్డి,కార్మికులు, యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# సొంత రాష్ట్రంలో ప్రజలు మరింత దోపిడీకి గురవుతున్నారు

### సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్




కుత్బుల్లాపూర్ జూన్ 2(వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నేడు సిపిఐ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ మరియు జగద్గిరిగుట్టలో జాతీయ జెండాను ఎగురవేసి ఆవిర్భావ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రజలు దోపిడీకి గురవుతున్నారని దోపిడి పోవాలంటే సొంత రాష్ట్రం ఏర్పడాలని ప్రజలు పోరాటం చేస్తే ఆ పోరాటాన్ని అవకాశంగా మలుచుకొని తెలంగాణ రాష్ట్ర సమితి నాయకత్వం ఉద్యమాన్ని ఉధృతం చేసి చివరికి వందలాదిమంది బలిదానాలతో తెలంగాణ ఏర్పడిందని, కానీ నేడు తెలంగాణ కొంతమంది చేతుల్లో బంధీ అయిందని సంపద మొత్తం లూటీ అయిందని ప్రాజెక్టుల పేరుతో వేలాదిమంది ప్రజలు తమ గోడు ఊరు వ్యవసాయం కోల్పోతే ఇంకా పునరావాసం అందుకోకుండా వేలాది మంది ప్రజలు ఉన్నారని ఇలా ఏ రకంగా చూసినప్పటికీ సొంత తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మరింతగా దోపిడీకి దగాకు గురయ్యారని, టిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ప్రజలకు మేలు చేకూరుస్తది అనుకుంటే అప్పటి అధికారులే అప్పటి నాయకులు అప్పటి కబ్జాదారులే నేడు మళ్ళీ కాంగ్రెస్ కండువా కప్పుకొని తిరుగుతున్నారని దీనివల్ల లాభపడేది అవకాశవాద రాజకీయ నాయకులు తప్పించి పేద మధ్యతరగతి ప్రజలు మాత్రం కాదని ఇప్పటికైనా ప్రజలంతా వాస్తవాలను తెలుసుకొని నిజంగా ప్రజల కోసం నిత్యం మాట్లాడే కమ్యూనిస్టుల వైపు నిలిస్తే దోపిడిదారులను తరిమి ప్రజారాజ్యం ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు యేసు రత్నం మాట్లాడుతూ తెలంగాణ వస్తే నీళ్లు నిధులు నియామకాలు వస్తాయని ఆశించినటువంటి ప్రజలు మోసపోయారని, గద్దర్నీకుతున్న వాళ్లంతా తెలంగాణ కోసం పోరాటం చేయని వాళ్లేనని నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు 250 గజాల స్థలాన్ని ఇవ్వాలని తూతూ మంత్రంగా కొంతమందికి కవిల పేరుతో కోటి రూపాయలు ఇస్తే సరిపోదని అందరికీ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి స్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,సహాయ కార్యదర్శులు వి హరినాథ్ రావు, డి రాములు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హైమావతి, సత్యవతి, జయమ్మ, సిపిఐ నాయకులు నరసింహారెడ్డి, సహదేవ రెడ్డి, సదానంద్, సాయిలు, దుర్గయ్య, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, యువజన సంఘం కార్యదర్శి వెంకటేష్, కీర్తి, విక్రమ్, సుంకిరెడ్డి, భీమేష్, సత్తిరెడ్డి, మహేందర్, బోనాల కనకయ్య,రాజు, దేవానందం, రవి, ప్రభాకర్, జంబు, తదితరులు పాల్గొన్నారు.



## రుద్రారంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జాతీయ జెండా ఆవిష్కరణ

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ గ్రామపంచాయతీ ఆవరణ పరిధిలో నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి హరి శంకర్ గౌడ్ జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ గీతం ఆలపించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయాలు, వారి ఆశయాల సాధన దిశగా ప్రభుత్వం ప్రతి అడుగును ప్రజల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని వేస్తోంది అని పేర్కొన్నారు. అలాగే, పటాన్చెరు మండల మరియు గ్రామ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీఓ రుద్రారం గ్రామ ప్రత్యేకాధికారి శంకర్ గౌడ్, ఇఓ రాజకుమార్, తాజా మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపిటిసి మన్నె రాజు మాజీ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గీతం పరిశోధక విద్యార్థి జి.హరీష్ కుమార్‌కు డాక్టరేట్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని ఈఈసీఈ విభాగం పరిశోధక విద్యార్థి జి.హరీష్ కుమార్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'బహుళ-ఇన్ పుట్, బహుళ-అవుట్ పుట్ (MIMO)-OFDM - పూర్తి రూపం కోసం హైబ్రిడ్ ఫ్రూట్ ఫ్లై-ఆధారిత సాల్ప్ స్వార్మ్ ఆప్టిమైజేషన్ (HFF-SSO) అల్గోరిథం ఉపయోగించి బహుళ-లక్ష్య సింగిల్-ఛానల్ ఆప్టిమైజేషన్'పై అధ్యయనం చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఈఈసీఈ ప్రొఫెసర్ పి.త్రినాథరావు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ హరీష్ పరిశోధన శక్తి సామర్థ్యం, డేటా విశ్వసనీయతను పెంచడం ద్వారా వైర్ లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థలను ఆప్టిమైజ్ చేయడానికి ఒక కొత్త పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. అంతేగాక, స్థిరమైన మొబైల్ నెట్ వర్కుల పెరుగుతున్న డిమాండ్లను పరిష్కరించే ఒక వినూత్న హైబ్రిడ్ అల్గోరిథంను పరిచయం చేస్తుందని తెలియజేశారు. డాక్టర్ హరీష్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్చెరు పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం, GHMC కార్యాలయం, మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్, బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయాలు, వారి ఆశయాల సాధన దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి అడుగును ప్రజల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని వేస్తోంది అని పేర్కొన్నారు. అలాగే, పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సపన దేవ్, మాణిక్యం, గూడెం మధు, విజయ్ గారు, మల్లికార్జున్, పట్టణ పుర ప్రముఖులు, కుల సంఘాల సభ్యులు, మహిళలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మరియు MDR యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# అమర వీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ

**ఆ అమరుల త్యాగాలను స్మరించుకుందాం..**

**తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి పాలన..**

**ఉద్యమకారులను గుర్తిస్తూ సకల జనులకు సమన్యాయం...**

**నీలం మధు ముదిరాజ్...**

**చిట్కుల్ క్యాంపు కార్యాలయంలో, అంబేద్కర్ కూడలిలో ఘనంగా రాష్ట్ర ఆవతరణ దినోత్సవం**

**జాతీయ జెండా ఆవిష్కరించిన నీలం.**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఎన్నో సంవత్సరాల అలుపెరుగని పోరాటం,ఎందరో అమరవీరుల త్యాగాలకు గుర్తు తెలంగాణ రాష్ట్రమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చిట్కుల్లోని ఎన్ఎంఆర్ కార్యాలయంలో, చిట్కుల్ అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రజల పట్ల వివక్షతను వ్యతిరేకిస్తూ నీళ్లు, నిధులు, నియామకాలు, స్వపరిపాలన నినాదాలతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసి తొలి, మలి దశ ఉద్యమాలలో ఎంతో మంది తమ ప్రాణాలను అర్పించి స్వరాష్ట్ర కలను సాకారం చేశారని కొనియాడారు. తెలంగాణ గడ్డ పోరాటాలకు అడ్డ అని పదేండ్ల బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక పాలనపై తిరుగుబాటు బావుటా ఎగరేసిన తెలంగాణ ప్రజానీకం తెలంగాణ రాష్ట్ర కలని సాకారం చేసి తెలంగాణ ఆకాంక్షలకు విలువిచ్చిన కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టారని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తూ అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తుందని వివరించారు. ముఖ్యంగా 10 ఏళ్ల పాలనలో అనగదొక్కబడిన వర్గాలకు పెద్ద పీట వేస్తూ ఇందిరమ్మ తరహాలో పాలన కొనసాగిస్తున్నాడన్నారు. అన్ని కులాలకు వర్గాలకు సమ న్యాయం లభించాలని దేశానికి ఆదర్శంగా నిలిచేలా బీసీ కులగణనను చేపట్టడంతో పాటు బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి చారిత్రాత్మక ఘట్టాలకు తెరతీసారని ప్రశంసించారు. సకల జనులకు సంక్షేమం లభించినప్పుడే సమాజంలో అభివృద్ధి సాధ్యమని నమ్మిన రేవంత్ రెడ్డి ఆ తరహాలోనే సుపరిపాలన అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాడని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యం చేయబడిన అమరుల కుటుంబాలకు ఆసరాగా నిలుస్తూ అమరు త్యాగాలను గుర్తిస్తున్నారని అదే విధంగా తెలంగాణ కవులకు కోటి రూపాయల నగదు పురస్కారం ఈరోజు అందజేస్తున్నారు అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్,సుధాకర్ రెడ్డి, ముత్తంగి అశోక్,షేక్ అజ్జు, వెంకటేష్, మురళి, సురేష్, శ్రీనివాస్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ



### తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ

కూకట్‌పల్లి, జూన్ 2(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి లోని జనసేన పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన అనేది ఎప్పటికీ మర్చిపోలేని చరిత్ర ఈ గొప్ప తెలంగాణ రాష్ట్రం ఎన్నో త్యాగాలు, కష్టసుఖాల మధ్య నిర్మాణం పొందిందని తెలిపారు.ఆ పోరాటం ప్రజల ఐక్యతకు సాక్ష్యం. తెలంగాణ ప్రజల ఆకాంక్షల్ని నిజం చేయాలన్న దృక్పథం జనసేన పార్టీకి ఎల్లపుడు ఉంది అని అన్నారు.అలాగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణపై ఎంతో ప్రేమ చూపిస్తున్నారు అని శంకర్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ప్రతి సందర్భంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గళం విప్పారు. భవిష్యత్తులో జనసేన పార్టీ తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించబోతోంది. అనడంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. ఈ విషయంలో మన నేత పవన్ కళ్యాణ్ మార్గదర్శనం మాకు బలాన్ని ఇస్తోందని, స్పష్టం చేశారు.

తెలంగాణలో జనసేన కార్యకర్తలకు భరోసా ఇచ్చే విధంగా పార్టీ నిర్మాణం అతి త్వరలో జరుగుతోంది. ప్రతి కార్యకర్తకు గౌరవం ఉండేలా, ప్రజల సమస్యలపై పోరాటం చేసేలా జనసేన తర్వలోనే బలంగా ఎదుగుతుంది దానికి సంబంధించిన కార్యాచరణ ఇప్పటికే మొదలైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళ నాయకులు కావ్య మండపాక ,శిరీష , అనిత గాలి ,ద్రాక్షాయణి ,జనసేన నాయకులు, యడమ రాజేష్, మండలి దయాకర్ , మాధవరెడ్డి, కొల్లా శంకర్ భోగాది వెంకటేశ్వరరావు , కార్యకర్తలు, రామలింగం జనసేన పార్టీ నాయకులు , వీర మహిళలు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా జరిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్ పల్లిబీ జూన్ 2(వాయిస్ టుడే) రాష్ట్రంలో నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిన రోజని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాలానగర్ లో మాజీ మంత్రి దివంగత నేత పీజేఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక నాయకులు సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చొరవే కారణమన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్సే అన్నారు. అందుకు కృతజ్ఞత గానే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. ఇక్కడ ప్రజల ఆకాంక్షల మీదకే రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## "స్పిరిట్ ఆఫ్ హైదరాబాద్" "శారీ వాక్" పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎంపీ వద్దిరాజు

హైదరాబాద్ : వాయిస్ టుడే: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మున్నూరుకాపు ప్రముఖులతో కలిసి చేనేత రంగానికి,నేతన్నలకు సంపూర్ణ మద్దతు తెలిపారు.చేనేత రంగాన్ని,నేతన్నలను ప్రోత్సహించేందుకు గాను "స్పిరిట్ ఆఫ్ హైదరాబాద్"పేరుతో ఆగస్ట్ 10వతేదీన నెక్లెస్ రోడ్డులో "శారీ వాక్"జరుగుతుంది.దీనిని భాగ్య మీడియా,హలో హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహిస్తాయి.ఇందుకు సంబంధించిన పోస్టర్లను సోమవారం సాయంత్రం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రవిచంద్ర మున్నూరుకాపు ప్రముఖులు వీ.ప్రకాష్,సుంకర బాలకిషన్,మీసాల చంద్రయ్య, సర్దార్ పుటం పురుషోత్తమ రావు,రౌతు కనకయ్య,ఎర్రా నాగేంద్రబాబు,మంగపతి బాబు,చందు జనార్ధన్, లవంగాల అనిల్,ఊసా రఘు,కనకేష్ పటేల్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాహకులు కోయ హరిమోహన్,కోయ కమల (భాగ్య మీడియా),పీ.వీ.లక్ష్మీలు "శారీ వాక్"గురించి ఎంపీ రవిచంద్రతో పాటు మున్నూరుకాపు ప్రముఖులకు వివరించారు.నెక్లెస్ రోడ్డులో ఆగస్ట్ 10వతేదీన నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో సుమారు 10వేల మంది మహిళలు పాల్గొంటారని, పలువురు ప్రముఖులు హాజరవుతారని తెలిపారు.చేనేత రంగాన్ని,నేతన్నలను మరింత ప్రోత్సహించడంలో భాగంగా ఈ కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరిగిందని,ఆ రోజు ఉదయం 6 నుంచి 10గంటల వరకు శారీ వాక్ ఉంటుందని,ఇది 3 కిలోమీటర్లు మేర కొనసాగుతుందని,ఏర్పాటు చేస్తున్న 60 స్టాల్స్ సాయంత్రం 6గంటల వరకు తెరిచి ఉంటాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తదితర ప్రముఖులు మాట్లాడుతూ, చేనేత రంగాన్ని,నేతన్నలను మరింత ప్రోత్సహించడానికి గాను నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. అలాగే,ఈ కార్యక్రమంలో మద్దూరి నాగలక్ష్మీ,పుష్పాలత,శెట్టిపల్లి ఉదయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




## నగర సివిల్ కోర్ట్ యాక్టింగ్ చీఫ్ జడ్జి పద్మజ

హైదరాబాద్ బీ జూన్ 2(వాయిస్ టుడే): తెలంగాణ అమరవీరుల త్యాగ ఫలితంగా ఏర్పాటైన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రజల అభీష్టం మేరకు బంగారు తెలంగాణగా తీర్చిదిద్దాలని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్ట్ యాక్టింగ్ చీఫ్ జడ్జి పద్మజ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవవాన్ని పురస్కరించుకొని సిటీ సివిల్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంచార్జి చీఫ్ జడ్జి పద్మజ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సమయంలో న్యాయవాదులు ప్రముఖ పాత్రను పోషించారని తెలిపారు. న్యాయవాదుల సంక్షేమానికి బార్ అసోసియేషన్ కృషి చేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. గౌరవ అతిథి మాజీ ఎమ్మెల్సీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఎన్ రామచంద్రరావు మాట్లాడుతూ నిధులు, నీళ్లు, నియామాకాల కోసం జరిగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదులు అగ్రభాగాన నిలిచారాని కొనియాడారు. ఉద్యమ సమయంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి అనేక ఆర్థిక ఇబ్బందులకు లోనైనా, నిరాశ చెందకుండా, ధైర్యంగా సమస్యలను ఎదుర్కొని రెట్టింపు ఉత్సవంతో ఉద్యమంలో పాల్గొన్నారని ప్రశంసించారు. అసెంబ్లీ ముట్టడి, వంటా- వార్పు, ధర్నాలు, నిరాహార దీక్షలు, పార్లమెంట్ ముట్టడి లాంటి అనేక ఆందోళన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పసుల నవీన్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సిటీ సివిల్ కోర్ట్ న్యాయవాదుల పాత్ర మరువలేనిదన్నారు. అరెస్టులు చేసి, కేసులు నమోదు చేసినా, భయపడకుండా తెలంగాణ సాధించే వరకు ఉద్యమాన్ని నడిపిన ఘనత న్యాయవాదులకే దక్కుతుందన్నారు. న్యాయవాదుల సమస్యల విషయమై గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం పట్ల విచారాన్ని వ్యక్తపరిచారు. త్వరలో సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని కలిసి న్యాయవాదుల సమస్యల పరిష్కారం మరియు సంక్షేమ కార్యక్రమాల విషయమై వివరించనున్నట్లు తెలిపారు, ఒకవేళ ప్రభుత్వము కూడా న్యాయవాదుల పట్ల నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న న్యాయవాదులకు సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి అజయ్, క్రీడా మరియు సాంస్కృతిక కార్యదర్శి ఆఫ్జాల్ పాషా, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జగత్ పాల్ రెడ్డి, సాయిబాబు, జనార్ధన్, శ్రీనివాస్ చారి, అడ్వకేట్ సొసైటీ డైరెక్టర్ మణికొండ ప్రవీణ్, మాజీ డైరెక్టర్ కొండూరు వినోద్ కుమార్, న్యాయవాదులు మాణిక్ ప్రభు, తిరుమల్, పట్నం చంద్రశేఖర్ మణికొండ వెంకటేశ్వరరావు, గోపిశెట్టి నరేందర్, దుబ్బాక హర్షవర్ధన్, వెంకటరమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## వెంగళరావు నగర్ డివిజన్లోని జాతీయ జెండా ఎగరవేసిన వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్

జూబ్లీహిల్స్ 2 జూన్ (వాయిస్ టుడే): వెంగళరావు నగర్ డివిజన్లోని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్పొరేటర్ దీదీప్యరావు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ బి.బ్లాక్ అధ్యక్షులు తూము వేణు



కూకట్‌పల్లి , జూన్ 2(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ సర్కిల్ పరిధిలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జండా సోమవారం ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం లోని అన్ని విభాగాల కాంగ్రెస్ నాయకులు ఎల్లేష్ యాదవ్, ప్రకాష్ ముదిరాజ్, సప్పిడి భాస్కర్, వెంకటేష్ యాదవ్, తూము కొండల్, మల్లేష్ యాదవ్, నర్సింహా చారీ, తూము సచిన్, యాదగిరి, బాణాల వెంకటేష్, గణేష్ యాదవ్, యాకయ్య, నరేష్, కర్రెమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తూము వేణు మాట్లాడుతు తెలంగాణ అమరశవీరుల త్యాగఫలం మరియు తెలంగాణ ప్రజల పోరాటాని గుర్తించి తెలంగాణ రాష్ట్ర%శీ% ఇచ్చి తెలంగాణ ప్రజల కల సాకారం చేసిన సోనియా గాంధీ సాకారం చేసిందన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాలత ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ సర్కార్ తరపున రాష్ట్రంలో బిసి లకు 42% రిజర్వేషన్లు, ఎస్సీ,ఎస్టీ, వర్గీకరణ కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటి నుండి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం, రాజీవ్ యువ వికాసం, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం, మిగిలి ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు, మరియు పలు సంక్షేమ పథకాలు నిర్ణయాలు అమల్లోకి తీసు కొస్తున్నారని తెలిపారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్‌పల్లి, జూన్ 2(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం శ్రీ భవాని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డివిజన్ పరిధిలో పాపిరెడ్డి నగర్ ఆస్బెస్టాస్ కమాన్ వద్ద పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది అమరుల త్యాగ ఫలమే నేడు మనము అనుభవిస్తున్నాం అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసుకున్న అమరుల త్యాగాలను స్మరించుకునే రోజు అని అదేవిధంగా అమరుల త్యాగాల ఫలితం తో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రతి ప్రజానీకానికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు నాగప్ప, అధ్యక్షుడు బాలయ్య, రెడ్డి సంక్షేమ సంఘం చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ కార్ల తిరుపతి రెడ్డి, కోశాధికారి చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, వెంకట రెడ్డి, కృష్ణా రెడ్డి, ఎం డి యూసుఫ్, ఎల్లా రెడ్డి, ఆరోగ్యం, వేణు, సుధాకర్ రెడ్డి మరియు ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో జాతీయ జెండా ఎగురవేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.






## యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు యాదాద్రి భోనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నివారించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, గుప్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హాజరై జెండా ఆవిష్కరించారు..అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



## బోడుప్పల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

వాయిస్ టుడే న్యూస్, జూన్ 02 బోడుప్పల్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో జండా ఆవిష్కరణ చేసి అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని తెలంగాణ ప్రభుత్వం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ పంకజ, కమీషనర్ శైలజ, బోడుప్పల్ కార్పొరేషన్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు మరియు అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.




## తిమ్మాపురం మండల ప్రజా పరిషత్ స్కూల్ ఉపాధ్యాయుల బడిబాట కార్యక్రమం

వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 02 : ఖిలా వరంగల్ తిమ్మాపురం మండల ప్రజా పరిషత్ స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. స్వరూప, ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బడిబాట బ్యానర్ చేతబట్టి తల్లిదండ్రులకు గ్రామ ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని చైతన్యం కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నాణ్యమైన విద్యను పొంది భావి భారత పౌరులుగా తీర్చాబడతారని , కార్పొరేట్ స్కూల్ల మాయలో తల్లిదండ్రులు పడకుండా అధిక ఫీజులు చెల్లిస్తూ అప్పుల పాలు కాకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య లభిస్తుందని అవగాహన కల్పిస్తూ గల్లీ గల్లీలో ఈ సందర్భంగా ప్రచారం నిర్వహించారు. ఈ బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు బి.కవిత ఏపీపీ చైర్మన్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన బీసీ సంక్షేమ



## సంఘం, స్వచ్ఛంద సంస్థల నాయకులు

### బీసీ నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

వరంగల్ / నర్సంపేట ( వాయిస్ టుడే )జూన్ 02 : నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండల కేంద్రం పాత్రికేయడు నమస్తే తెలంగాణ దినపత్రిక నర్సంపేట నియోజకవర్గ ఆర్ సి పిట్టల కుమార్ ముదిరాజ్ మాతృమూర్తి పిట్టల విజయ దశదిన కర్మ కార్యక్రమం సోమవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ శనివారం పాల్గొని స్వర్గీయ పిట్టల విజయ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గిరగాని సుదర్శన్ గౌడ్, బెజ్జంకి ప్రభాకర్, ఏ ఎస్ ఆర్ సేవా ఫౌండేషన్ ఎర్రబోయిన రాజశేఖర్, బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ నాయకులు నూనె రంజిత్ ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్‌కుమార్ యాదవ్, మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర ఆలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్ వెంకట్ రావు ఐఏఎస్



వాయిస్ టుడే వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోరకు భీమేశ్వర ఆలయంలో భక్తులకు నిత్య పూజలు,కోడె మొక్కుల చెల్లింపు లు మరియు ఇతర స్వామి వారికి కైంకర్యాలు చెల్లించుకోవడం కొరకు భక్తుల సౌకర్యాలు ఏర్పాటు పనులను ఆలయ ఈఓ కె వినోద్ తో కలసి పరిశీలించారు. వారి వెంట ఈ ఈ రాజేష్, డి ఈ లు రఘునందన్, మైపాల్ రెడ్డి ఏఈఓ జి అశోక్ , అనుబంధాలయ పర్యవేక్షకులు వి వెంకట ప్రసాద్ ఆలయ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

**-అలరింపజేసిన చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు**



వరంగల్ ( వాయిస్ టుడే ) 02 జూన్ : వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ మైదానంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు. కార్యక్రమం లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ గుండు సుధారాణి, శాసనమండలి సభ్యులు బస్వారాజు సారయ్య, శ్రీపాల్ రెడ్డి, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజ్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీపీ అంకిత్ కుమార్ లతో కలిసి స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి.

ఈ సందర్భంగా మంత్రి చేతులమీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ పంపిణీ చేశారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలు తెలియజేస్తూ ప్రదర్శించిన శకటాలు, ఏర్పాటుచేసిన స్టాల్స్ లను మంత్రి సందర్శించారు. అంతకుముందు ఖిలా వరంగల్ మధ్యకోటలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు మంత్రి శ్రీనివాసరెడ్డి , నగర మేయర్ గుండు సుధారాణి, ఎం ఎల్ సి లు బస్వరాజు సారయ్య, శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యే లు రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్ నాగరాజు శాలువాలతో సన్మానించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనమండలి సభ్యులు బస్వారాజు సారయ్య, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజ్, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ వేడుకలు



తొర్రూరు , జూన్ 2 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయమూర్తి ధీరజ్ కుమార్ దామెర జాతీయ పతాకావిష్కరణ చేసి వందన సమర్పన చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అయిలినేని ముకుందరావు,ఏజిపి లింగాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మైలపాక అశోక్ , సీనియర్ న్యాయవాదులు బండపల్లి వెంకన్న , కలువకొలను ప్రవీణ్ రాజు , వల్లపు మధుసూదన్ , పొనుగంటి ఏకాంబరం, వల్లపు ఐలోని , గంగాధర విజయ, గంపల ప్రవీణ్, గంధం గోపాల్, కోర్టు సిబ్బంది కోర్టు కానిస్టేబుల్ పాల్గొన్నారు . ఈకార్యక్రమ అనంతరం తెలంగాణ ఉద్యమ జేఏసీ కన్వీనర్ ఉద్యమకారులు ప్రవీణ్ రాజును జడ్జి ధీరజ్ కుమార్, న్యాయవాదులు ఘనంగా సన్మానించి ఆయన ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. ఆ తరువాత న్యాయవాదులు తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ అమరవీరులకు మౌనం పాటించి నివాళు లర్పించారు.



## సోనియమ్మతోనే తెలంగాణరాష్ట్ర కలసాకారం

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి

తొర్రూరు, జూన్ 2 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మతోనే రాష్ట్ర కల సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అమరవీరులకు నివాళులర్పించి, జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే అమరవీరుల ఆశయాలు నేరవేరుతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి,మేకల కుమార్, కందాడి అచ్చిరెడ్డి,కందాడి అశోక్ రెడ్డి, చెవిటి సధాకర్,మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి, భూసాని రాము, గుండాల నర్సయ్య,జలకం శ్రీనివాస్,బిక్షం గౌడ్,నల్లమాస సమ్మయ్య గౌడ్, నల్లపు రాజు,బూర్గుల ప్రశాంతి, రాజేష్ యాదవ్,దొంగరి రేవతి శంకర్, ముద్దసాని సురేష్, బిజ్జాల అనిల్, వెన్నెం సోమిరెడ్డి,గూడెల్లి రామచంద్రయ్య, రమేష్ నాయక్, మహేష్,హరీష్, మహేశ్వరి, రాణి, అనిత, యశోద, అమల,చిన్న కోటయ్య,అభిరామ్, పరశురాములు, గిరిధర్,రోహిన్, మధు తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 2 స్వరాష్ట్ర స్వప్నం సాకారం అయిన రోజు అమరవీరుల త్యాగాల ఫలితం తెలంగాణ

### సోనియా గాంధీకి తెలంగాణా ప్రజలు ఎల్లకాలం కృతజ్ఞతలు చెప్పాలి

### తెలంగాణా ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి

కాజీపేట, వాయిస్ టుడే: ఆరున్నర దశాబ్దాల ఆకాంక్షలు నెరవేరిన రోజు.. స్వరాష్ట్ర స్వప్నం సాకారం అయిన రోజు జూన్ 2 అని తెలంగాణా స్టేట్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ ఆర్.టి.సి క్రాస్ రోడ్ కపాడియాలోని తెలంగాణా ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ విజయ ఆయిల్ రాష్ట్ర కార్యాలయంలో జంగా రాఘవ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మగౌరవ నినాదం ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం అలుపెరగని పోరాటాలతో సాధించిన విజయం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. తెలంగాణ విద్యార్థి అమరుల స్వప్నం ను నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సంక్షేమం, అభివృద్ధితో విరాజిల్లుతున్న మన ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనమన్నారు. తెలంగాణ ప్రజల కాంక్షను తీర్చిన తల్లి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ కి తెలంగాణా ప్రజలు ఎల్లకాలం కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణా ఆయిల్ ఫెడ్ పరిధిలోని సిబ్బందికి, ఆయిల్ పామ్ రైతులకు రాష్ట్ర ప్రజలకు చైర్మన్ జంగా రాఘవ రెడ్డి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, హెచ్.ఆర్ మేనేజర్ సత్యనారాయణ, మార్కెటింగ్ మేనేజర్ తిరుమలేష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డల్లాస్‌లో కేటీఆర్‌ను కలిసిన మాచర్ల ప్రణతి

### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ప్రజా నాయకుడు

### బీఆర్ఎస్ నేత కేటిఆర్‌తో మాచర్ల ప్రణతి




కాజీపేట, వాయిస్ టూడే: భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావును కాజీపేట కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాచర్ల ప్రభాకర్ కుమార్తె మాచర్ల ప్రణతి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు అమెరికాలోని డల్లాస్ లో నిర్వహిస్తున్న ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనడానికి వెళ్లిన కేటీఆర్ ను ప్రణతి కలిశారు. ఈ సందర్భంగా ఓరుగల్లు ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వెంటే అని, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ప్రజా నాయకుడని, వారి నాయకత్వాన్ని బలపరుస్తామని కేటీఆర్ కు ప్రణతి వివరించారు. కేటీఆర్ కలవడం తనకెంతో సంతోషాన్నిచ్చిందని వారి ప్రసంగం ఉత్సాహాన్ని నింపిందని ఈ సందర్భంగా ప్రణతి తెలియజేశారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం

## పాల్గొన్న 43,44, డివిజన్ తెలంగాణ ఉద్యమకారులు



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 43 44 డివిజన్ లలో ఉద్యమకారులు మేకల సురయ్య ఇల్లందుల రవి గ్రామ పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ జెండా మరియు జాతీయ జెండాలను ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 44వ డివిజన్ ఉద్యమకారులు మేకల సూరయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ జెండాకు వందనం నిర్వహించరు.

అనంతరం బిఆర్ఎస్ పార్టీ జెండాను 43వ డివిజన్ ఉద్యమకారులు ఇల్లందుల రవి ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఉద్యమకారులు రాష్ట్ర అవతరణ గేయాన్ని ఆలపించారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారులు మేకల సూరయ్య మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావంలో బిఆర్ఎస్ పార్టీ సారథ్యంలో కెసిఆర్ ఎనలేని కృషి చేశారాని అలాగే సకలజనులు సబ్బండ వర్గాల అండదండలతో కెసిఆర్ కేంద్రం మెడలు వంచి నాలుగున్నర కోట్ల ప్రజల తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చారాని, ఆ సందర్భంగా మనం ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని వేడుకలు జరుపుకుంటున్నామని తెలుపుతూ డివిజన్లోని ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజే జన్మదినం జరుపుకుంటున్న మేకల జయశ్రీ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమం లో 44వ డివిజన్ తిమ్మాపురం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల నాగరాజు, తిమ్మాపురం ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు బండి కనకరాజు, ఝాన్సీ నగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి గొల్లపల్లి వీరస్వామి, బిఆర్ఎస్ నాయకులు గ్రామ పెద్దలు మండల సారయ్య, ఆవునూరి బుచ్చయ్య ముప్పసారంగపాణి మేకల నారాయణ కొత్త పెల్లి సారమ్మ ,లక్క కృష్ణ ,ఇల్లందుల జనార్ధన్, బండి గట్టయ్య ,తిప్పారపు రాజు, టెంట్ హౌస్ జానీ ,అనిల్ తదితరులు రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో మిఠాయిలు పంచి పెట్టుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# క్రైస్తవుల ఏళ్ల నిరీక్షణ ఫలించిన రోజు

**ఎన్నికల హామీ నెరవేర్చిన ప్రభుత్వం**

**సమిష్టి కృషి ఫలితమే ప్రభుత్వం నుంచి 3 ఎకరాల భూమి కేటాయింపు**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**ఎంపీ, ఎమ్మెల్యేలకు క్రైస్తవ సంఘాల కృతజ్ఞత అభినందన సభ**



హనుమకొండ, వాయిస్ టుడే: ప్రజా ప్రభుత్వంలో నిత్యం ప్రజల సమస్యల పరిష్కారినికి పాటు పడుతున్నామని, ఎన్నో ఏళ్ల మీ నిరీక్షణ ఫలించిందని పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. క్రైస్తవుల సోదరులు సహాయ సహకారాలతో ఎమ్మెల్యేగా విజయం సాధించానని, మీరు ఇచ్చిన గెలుపులో మీకోసం శ్రమించడం గొప్ప అవకాశమని తెలిపారు. సోమవారం హనుమకొండలోని సెయింట్ బాప్టిస్ట్ చర్చ్ లో జరిగిన వరంగల్ పశ్చిమ క్రైస్తవ సమాజం ఏర్పాటు చేసిన కృతజ్ఞత అభినందన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య హాజయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గెలిచిన 16 నెలల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చి ప్రజల ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రెండో అతిపెద్ద నగరమైన త్రినగరిలో అన్ని కులాలకు, మతాలకు సమానంగా అభివృద్ధి ఫలాలను అందిస్తామన్నారు. సమిష్టి కృషి ఫలితమే 3 ఎకరాల భూమిని ప్రభుత్వం నుంచి కేటాయించడమని పేర్కొన్నారు. మడికొండలో స్థలం కేటాయింపుకు స్థానిక శాసనసభ్యుడి కృషి ఉందని, ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని తెలిపారు. గత పాలకుల హయాంలో జరగని అభివృద్ధి పనులు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎంపీ ప్రభుత్వం అందజేసిన 3 ఎకరాల జీఓ కాపీని చర్చి పెద్దలకు, సంఘ కాపరులకు అందజేశారు. తమ మత విశ్వాసుల ఏళ్ల నిరీక్షణ ఫలించిన సందర్భంగా సంఘపెద్దలు, సంఘ కాపరులు ఎమ్మెల్యేలను సన్మానించుకుని తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, బోడ డిన్న, డాక్టర్ పులి అనిల్ కుమార్, డాక్టర్ పాలూరి శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.



## ఫర్టిలైజర్ షాపుల ఆకస్మికతనికి

### నకిలీ విత్తనాలు అమ్ముతే కఠిన చర్యలు ఎస్సై రాజకుమార్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 2: బోయినపల్లి మండలంలోని పలు పలు ఫర్టిలైజర్ షాపులను ఎస్ఐ రాజ్ కుమార్ ఏవో ప్రణితల ఆధ్వర్యంలో ఆకస్మిత కమిటీ చేశారు. 2025 సీజన్ కు గాను, విత్తనాల సేకరణ, అమ్మకాలు పై నియంత్రణ కొరకు కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మండలం లోని పలు విత్తన షాప్ లను మండల ఎస్సై రాజ్ కుమార్ , మండల వ్యవసాయ అధికారి ప్రణీత, రుద్రంగి వ్యవసాయ అధికారి ప్రియ దర్శిని విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం లో సుమారు 6500 ఎకరాలలో ప్రత్తి సాగు చేసే అవకాశం ఉందనీ దాని కొరకు అవసరమయ్యే ప్రత్తి పాకెట్స్ విత్తన డీలర్ల దగ్గర అందుబాటులో ఉన్నాయన్నారు. మండలం లోని అన్ని దుఖనాలలో ప్రత్తి ప్యాకెట్ల కొనుగోళ్లు, అమ్మకాలను నిశితంగా పరిశీలించామని ,ఇప్పటి వరకు మండలం లో డీలర్ల వద్ద 11394 ప్రత్తి ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

## పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న తూడి లచ్చన్న



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 2: బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దేవాలయం లో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా TL అధినేత తూడి లచ్చయ్య పాల్గొనడం జరిగింది... ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ చిందం రమేష్ గారు, గ్రామ పెద్దలు, యువకులు మరియు తూడి లచ్చన్న యువసేన సభ్యులు పాల్గొనడం జరిగింది..

## జిగిర్ షరీఫ్ దర్గాను సందర్శించిన ఏసిపి మాధవి, సీఐ రామకృష్ణ గౌడ్



జమ్మికుంట జూన్ 2 (వాయిస్ టుడే): జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై దర్గా ఉర్సు ఉత్సవాలు ఈనెల ఏడో తేదీ శనివారం నుండి ప్రారంభం కానున్నది. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసీపీ మాధవి జమ్మికుంట పట్టణ సిఐ ఎస్.రామకృష్ణ గౌడ్ దర్గాకు సందర్శించి దర్గా వద్ద ట్రాఫిక్ నియంత్రణ గురించి బందోబస్తు గురించి కమిటీకు సలహాలు,సూచనలు ఇచ్చినారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు చెప్పినారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ హుజురాబాద్ ఏసిపి మాధవి కి శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్,దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం,దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్,దర్గా కమిటీ కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్,దర్గా కమిటీ సభ్యులు మొహమ్మద్ అబ్బాస్,ఇమ్రాన్,ఇర్ఫాన్,సమీర్,అక్రమ్,అజ్మత్ పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగరవేసిన సీఈవో వినోద్



వాయిస్ కూడా ప్రతినిధి బోయినపల్లి జూన్ 2 : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో సీఈఓ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ విస్తరణపై త్వరలో పవర్ పాయింట్ ప్రదర్శన

**రూ.76 కోట్ల పనులకు త్వరలో టెండర్లు**

**భీమేశ్వరాలయంలో దర్శనాలకు ఏర్పాటు**

**రాజన్న ఆలయాన్ని మూసివేయడం లేదు**

**అత్యాధునిక వసతులతో 50 ఎకరాల్లో నూతన గోశాల**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**ఆలయ విస్తరణ తదితర అంశాలను దేవాదాయ శాఖ నూతన కమిషనర్ వెంకట్రావుకు వివరించిన ఆలయ అధికారులు**

**తిప్పాపూర్ లోని గోశాలను సందర్శించిన దేవాదాయ శాఖ కమిషనర్, కలెక్టర్**

**హాజరైన వీటీడీఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



వాయిస్ టుడే వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనుల పై త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వేములవాడ పట్టణ వాసులు, భక్తులు, ప్రజలందరికీ అవగాహన కల్పించనున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, భీమేశ్వరాలయంలో ఏర్పాట్లపై ఆలయ గెస్ట్ హౌస్ లో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు,వీటీడీఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు.

రాజన్న ఆలయ విస్తరణపై భక్తులు, వేములవాడ వాసులు, ప్రముఖులు, పండితులు అందరికీ త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు విప్ తెలిపారు. రూ. 76 కోట్లతో ఆలయ విస్తరణ పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నట్లు వివరించారు. రాజన్న ఆలయాన్ని మూసివేయమని స్పష్టం చేశారు. దీనిపై ఎలాంటి అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. స్వామి వారికి నిత్య పూజలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఆలయంలో పనులు చేపట్టనున్న దృష్ట్యా భక్తులకు భీమేశ్వరాలయంలో దర్శనానికి ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. భీమేశ్వరాలయంలో నిత్య కల్యాణం షెడ్లు, భక్తుల దర్శనం క్యూలైన్లు, కోడెమొక్కుల క్యూ లైన్లు, ఆలయ ఆవరణలో షెడ్లు తదితరుల మౌలిక వసతులు వంటి మొత్తం 8 పలు అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నట్లు వెల్లడించారు. విశాలమైన స్థలం, ఆధునిక సౌకర్యాలతో గోశాలలు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించగా, స్థానికంగా స్థలం గుర్తించాలని చర్చించారు.

రాజన్న ఆలయ సమీపంలో కిలోమీటర్ పరిధిలో పెద్ద పెద్ద భవనాలు నిర్మించవద్దని గతంలో జారీ చేసిన జీవో ను 100 మీటర్లకు కుదించాలని చర్చించి సదరు జి ఓ సవరణ ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించాలని పేర్కొన్నారు.

### కోడెల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

రాజన్న ఆలయానికి సంబంధించిన గోశాల లోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని దేవాదాయ శాఖ కమిషనర్ అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా గోశాల ఆవరణ కోడెలను కలెక్టర్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కోడలకు పచ్చి గడ్డి ఇవ్వాలని నాణ్యమైన దాన పెట్టాలని క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించి కావాల్సిన మందులు అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో స్థపతి వల్లి నాయగన్, ఈఓ వినోద్, ఈఈ రాజేశ్, డీఈ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ కాశీబుగ్గ మండల అధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



వరంగల్ (వాయిస్ టుడే) జూన్ 2 : వరంగల్ తూర్పు కాశీబుగ్గ చౌరస్తా నాలుగు సింహాలు వద్ద బీజేపీ కాశీబుగ్గ మండల%శీ% అధ్వర్యంలో 12 వ తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలో భాగంగా తెలంగాణ చిన్నమా స్వర్గీయ సుష్మాస్వరాజ్ కు బీజేపీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ మాలర్పణ చేసినారు ,తరువాయి బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ మువ్వెనల జెండా ను ఎగిరవసారు, తరువాత మండల అధ్యక్షుడు అపురూప రజనీష్ నేత అధ్యక్షతన తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేసిన సమావేశం ను ఉద్దేశించి జిల్లా అద్యక్షులు గంట రవి కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రధాన మంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ కోసం విభజన హామీలే కాక లక్షలాది కోట్ల అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్రం నలుమూలల జాతీయ రహదారులు నిర్మాణం మన మామూనూర్ ఎయిర్పోర్ట్ కి నిధులు సమ్మక్క-సారక్క ట్రైబల్ యూనివర్సిటీ,రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే స్టేషన్ ల ఆధునీకరణ,రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పనిని ఎయిమ్స్ హాస్పిటల్ ని మన వరంగల్ నగర అభివృద్ధి కి స్మార్ట్ హెరిటేజ్ అమృత్ పథకాల నిర్వహణకు కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేసారు తెలంగాణ అభివృద్ధి కి కట్టుబడి నిరంతరం తెలంగాణ ప్రజల అభివృద్ధికి రాష్ట్ర బిజెపి తో కలిసి పని చేస్తున్నారు అని అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జరుపుతున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్న ఎవరు కూడా తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్నవారు కాదు అయినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఉత్సవాలు నిర్వహించడం సమంజసంగా లేదని బిజెపి భావిస్తుంది మంత్రి సురేఖ కానీ పొంగులేటి కానీ తెలంగాణ ఉద్యమం లో సంబంధం లేనివారు అని అన్నారు , తదనంతరం కార్యక్రమం లో పాల్గొన్న ఉద్యమకారులను గణంగా సన్మానించడం జరిగింది ఇ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి,గడల కుమార్,మార్టిన్ లూథర్,బైరి మురళి కృష్ణ,కుచన క్రాంతి,బైరి శ్యామ్,కోమాకుల నాగరాజు,కందుకూరి శ్రీనివాస్,కోట సతీష్, బొడ్డు రాకేష్,రాఘవాచారి, అల్లి అజయ్,గబ్బెట్ ప్రవీణ్,గాదె భిక్షపతి,మామిడాల సతీష్,గుర్రపు సత్యనారాయణ బోడా విజయ్,ముంద్రటి వెంకటేశ్వర్లు, పల్లకొండ కోటి, ముచ్చెర్ల ప్రభాకర్ పాల్గొన్నారు.



## కాజీపేట పోలీస్ స్టేషన్‌లో రాష్ట్ర అవతరణ వేడుకలు

కాజీపేట, వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సోమవారం వరంగల్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలోని కాజీపేట పోలీస్ స్టేషన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ వై. సుధాకర్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నవీన్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఫాతిమా వద్ద నుండి దర్గా వరకు ఫ్లాగ్ మార్చ్..

వరంగల్ సిపి ఉత్తర్వుల మేరకు కాజీపేట ఏసీపి ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ మరియు కాజీపేట డివిజనల్ సిబ్బంది తో ఫాతిమా వద్ద నుండి దర్గా వరకు ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మడికొండ సిఐ పుల్యాల కిషన్, ధర్మసాగర్ సిఐ ప్రవీణ్ కుమార్, కాజీపేట ట్రాఫిక్ సిఐ, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజలకు భద్రత భరోసా కల్పించడం కొరకు ప్రతిరోజూ ఒకచోట ఫ్లాగ్ మార్చడం నిర్వహించడం జరుగుతున్నదని కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తెలియజేశారు.



## తెలంగాణ అవతరణ దినోత్సవవేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 2: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల వ్యాప్తంగా , తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . బోయినపల్లి మండల కేంద్రంతో పాటు ఆయ గ్రామాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించగా బోయినపల్లి లో పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాజకుమార్ మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పి సీఈవో వినోద్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నారాయణరెడ్డి,వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ కోట్ట పల్లి సుధాకర్, రైతు వేదికలో ఏవో ప్రణీత, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, బిజెపి ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురాం లు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి, అమరవీరులకు నివాళులు అర్పించారు... తెలంగాణా స్వరాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసి, అమరులైన వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు... ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు పాల్గొన్నారు




## కార్మికులే మార్కెట్లకు పునాది - ఒడితల ప్రణవ్

- రైతులకు అండగా ఉంటాం.
- మార్కెట్ వ్యవస్థపై నమ్మకం కలిగేలా కృషి చేస్తాం.
- దడ్వాయి,హమాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

జమ్మికుంట జూన్ 2 (వాయిస్ టుడే): మార్కెట్ల అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలను త్వరలో తీసుకొస్తున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలో గల వ్యవసాయ మార్కెట్ లో కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులే మార్కెట్లకు పునాది అని వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మూడేళ్ల పాటు ఎదురుచూసిన పాలకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసుకున్నామని,ప్రభుత్వానికి రైతులకు వారధిగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని తెలిపారు.దడ్వాయి,హమాలి వారి విజ్ఞప్తి మేరకు మార్కెట్ లో నెలకొన్న సమస్యల పరిష్కారాలకు,వారు అడిగిన వాటికి,అభివృద్ధి పనులకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

### బీజేపీ,బీఆర్ఎస్ దొందూ దొందే..ప్రణవ్

రాష్ట్రంలో కుస్తీ,దేశంలో దోస్తీ అన్నట్టు బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు వ్యవహరిస్తున్నాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సాక్ష్యాత్తు కేసీఆర్ కూతురు కవిత చెప్పిన మాటలు బీజేపీ నాయకులు దాన్ని ఆమోదించడం చూస్తే వారి దోస్తీ ఏ విధంగా ఉందో ప్రజలకు ఇప్పుడు అర్థం అవుతుందని అన్నారు.గతంలో ఎన్నికల సమయంలో ఈ విషయంపై అనేక సార్లు తాను మాట్లాడానని ఇప్పుడది రుజువైందని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్,డైరెక్టర్లు,సెక్రెటరీ,హమాలీ దడ్వాయి సంఘం అధ్యక్షులు,కాటన్ మిల్ అసోసియేషన్,మాజీ అధ్యక్షులు,జమ్మికుంట పట్టణ,మండల నాయకులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

జమ్మికుంట జూన్ 2 (వాయిస్ టుడే ): పట్టణంలోని స్పందన అనాథ ఆశ్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు హుజురాబాద్ బిఆర్ఎస్ యూత్ నాయకులు మోరే మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఫ్రూట్స్ , బ్రెడ్ పిల్లలకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున ఎస్సీ మాజీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషకరమని, తెలంగాణ రాష్ట్రంలో దళితుల ఆర్థిక వ్యవస్థ బాగుపడాలని దళిత బంధు పథకం అమలులో ప్రత్యేక పాత్ర పోషించిన వ్యక్తి బండ శ్రీనివాస్, హుజురాబాద్ నియోజకవర్గం లో పూర్తిస్థాయిలో దళిత బంధు అందించడంలో కృషిచేసిన బండ శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు అలాగే పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా పోచమ్మ తల్లి పున ప్రతిష్ట



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 2: బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు హోమ కార్యక్రమాలు నిర్వహించారు. పోచమ్మ తల్లి ,పోతురాజు, సారుగామ్మ విగ్రహ ప్రతిష్ట లో భాగంగా గణపతి పూజతో మూడవరోజు సోమవారం దేవత యంత్ర స్థాపన విగ్రహ ప్రతిష్టాపనము , కళన్యాసము ,ప్రాణ ప్రతిష్ట, బలిహరము, దిష్టి కుంభము,పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించరు .ఈ సందర్భంగా గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్సై భార్గవ్‌ను సస్పెండ్ చేయాలి

### నేషనల్ హుమెన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) రాష్ట్ర అధ్యక్షురాలు పివి సౌమ్య.

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల ట్రైన్ ఎస్సై భార్గవ్ ఒక దళిత యువకుడిని చితకబాదిన సంఘటన తెలుసుకొని బాధితుడికి అండగా నిలబడతామని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ రాష్ట్ర ఇన్చార్జి తిప్పారపు సంపత్ తో ఆమె ఫోన్లో మాట్లాడి పూర్తి వివరాలు తీసుకున్నారు. బాధితుడి ప్రక్షాణా నిలబడి న్యాయం జరిగేంత వరకు చట్టబద్ధంగా పోరాటం చేస్తామని ఆ ట్రైని ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో)హుజూరాబాద్ నియోజకవర్గం అధ్యక్షురాలిగా తాళ్లపేల్లి దేవేంద్ర నియామకం

హుజురాబాద్ జూన్ 2 (వాయిస్ టుడే): నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) హుజరాబాద్ నియోజకవర్గం అధ్యక్షురాలుగా తాళ్లపేల్లి దేవేంద్ర నియామకం అయ్యారు. హుజురాబాద్ మండల కేంద్రంలో గల శాతవాహన స్కూల్ లో నేషనల్ హ్యూమెన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) హుజురాబాద్ నియోజకవర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నేషనల్ హుమెన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) రాష్ట్ర అధ్యక్షురాలు పివి సౌమ్య, తెలంగాణ రాష్ట్ర మీడియా ఇన్ఛార్జి పర్కాల సమ్మయ్య గౌడ్ హాజరై హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు, మండల అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మానవ హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరిగినా గాని నేషనల్ హుమేన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) అక్కడ ప్రత్యక్షమై ఆ సమస్య పరిష్కరించే అంతవరకు బాధితుల పట్ల న్యాయబద్ధంగా పోరాటం చేస్తుందని ఆమె అన్నారు. సమాజంలో విద్య సంస్థలు పెట్రోల్ బంకులు హాస్టల్స్ అనేక వ్యాపార వర్గాల్లో దోపిడీ జరుగుతుందని ఆ దోపిడిని అరికట్టలేకపోతున్నారు కొందరు, కానీ నేషనల్ హుమేన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) అలాంటి వారి ఆట కట్టించే కోసం నడుం బిగించిందన్నారు. మా ఆర్గనైజేషన్ స్వచ్ఛందంగా ఎక్కడ సమస్య ఉన్న అక్కడ



వాలిపోయి ఆ సమస్యను స్వీకరించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే కోసం కృషి చేస్తామన్నారు.

మాకు అప్పగించిన ఈ బాధ్యతలను నీతి న్యాయం ధర్మంగా ప్రజల పక్షాన నిలబడి స్వచ్ఛందంగా ప్రజల పక్షాన నిలబడి కృషి చేస్తామనీ, నాకు బాధ్యతలు అప్పగించిన నేషనల్ హుమేన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) జాతీయ చైర్మన్ ఆయిల్నేని శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షురాలు పివి సౌమ్య, సమ్మయ్య గౌడ్ లకు హుజరాబాద్ నియోజకవర్గం అధ్యక్షురాలిగా నియమాకమైన తాళ్లపెల్లి దేవేంద్ర కృతజ్ఞతలు తెలిపారు. హుజురాబాద్ మండల అధ్యక్షురాలిగా పంజాల లక్ష్మి. జమ్మికుంట మండల అధ్యక్షురాలుగా ఇటుకల స్వరూప. కమలాపూర్ మండల అధ్యక్షురాలుగా బి. చంద్రకళ. హుజురాబాద్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీగా మల్లెల సరిత. ఉపాధ్యక్షురాలిగా సబ్బని మాధవి. అడిషనల్ సెక్రటరీ గోలి సరిత. కన్వీనర్ గా పబ్బు లావణ్య. ఎగ్జిక్యూటివ్ మెంబర్ జంపాల సువర్ణ. హుజురాబాద్ మండల ఉపాధ్యక్షురాలుగా బండారి స్వప్న. జనరల్ సెక్రెటరీగా బోద్దుల లావణ్య. తదితరులు నియమించారు.



## సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జమ్మికుంట జూన్ 2 (వాయిస్ టుడే): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని జమ్మికుంట గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ చిత్రపటానికి కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి పి సి సి ప్రచార కమిటీ సభ్యుడు సాయిని రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, డైరెక్టర్లు గడ్డం దీక్షిత్, మానుపాటి సూర్య, మాదాసి సునీల్ రావు, రాజేశ్వరరావు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి రషీద్, పాషా, అలాగే సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడెం సారంగపాణి, ముద్దమల్ల రవీందర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు తోట స్వప్న, మాజీ కౌన్సిలర్స్ బొంగోని వీరన్న గౌడ్, దిడ్డి రాము, శ్రీహరి, పిట్టల సీతా రమేష్, దేశిని రాధా సదానందం గౌడ్, లింగారావు, పోతిరెడ్డి మల్లయ్య, శ్రీపతి నరేష్, ఆడెపు కిరణ్, యాట్ల అశోక్, మిడిదొడ్డి శంకర్, దొంగల భాస్కర్, ప్రణయ్, మైస మహేందర్, పిడుగు భాగ్యక్క తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ మేనేజర్ పై చర్యలు తీసుకోండి

### డిప్యూటీ సీఎం న్యాయం చేయాలని విజ్ఞప్తి



ఖమ్మం , జూన్ 2 ( వాయిస్ టుడే): తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ పెన్షన్ దారులకు పెన్షన్ ఇవ్వకుండా నిలిపివేసి పది నెలల నుండి ఇబ్బందులకు గురి చేస్తున్న ఘటన ఖమ్మం జిల్లా మధిర మండల దెందుకూరు గ్రామంలో చోటుచేసుకుంది.ఆలస్యంగా వెలుగులోకి వచ్చి ఈ ఘటనపై సోమవారం బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మండల పరిధి దెందుకూరు గ్రామానికి చెందిన కొత్తపల్లి సుధా, పగిడిపల్లి కాంతమ్మ,భర్తలు వివిధ కారణాలతో మృతి చెందగా వీరికి వితంతువుల పెన్షన్ గద్దల పున్నమ్మకి ఒంటరి మహిళ పెన్షన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది దీంతో వారు పెన్షన్ పైనే నివసిస్తున్నారు.అయితే దెందుకూరు తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్ (టీ.జి.బి)మేనేజర్ తీరుతో ఇల్లు గడవక పస్తులు ఉంటున్నామని బ్యాంక్ మేనేజర్ రకరకాల కొర్రీలు పెట్టి మా పెన్షన్ ఆపివేశారని వారు ఆవేదన చెందారు.అంజలి డ్వాక్రా గ్రూపులో సభ్యులుగా ఉన్న మేము ఒకరిద్దరు కట్టకుంటే వాళ్లు డబ్బులు కట్టేంతవరకు మీ పెన్షన్ ఆఫ్ చేస్తున్నామని బ్యాంక్ మేనేజర్ మమ్మల్ని వేధిస్తూ పెన్షన్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కన్నీటి పర్యంతమయ్యారు.బ్యాంకు కి వెళ్లి మేము బ్యాంకు కి ఎటువంటి బాకీ లేమని మాకు పెన్షన్ ఇవ్వాలని దండాలు పెట్టిన మీ గ్రూపు సభ్యులు ఓ ఇద్దరూ డబ్బులు కట్టాలి ఆ డబ్బులు కట్టించండి లేదా బయటికి వెళ్లిపోండని దురుసుగా మాట్లాడుతున్నాడని చెప్పుకొచ్చారు.స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రభుత్వం వితంతువులకు,ఒంటరి మహిళలకు ఇస్తున్న పెన్షన్ ని పెన్షన్ లబ్ధిదారులమైన మేము పెన్షన్ తీసుకోకుండా పెన్షన్ ఆఫ్ చేసిన టీజీబీ బ్యాంక్ మేనేజర్ తీరుపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.



## ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

ఖమ్మం, జూన్ 2 ( వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన వారి త్యాగం మరువలేనిదన్నారు. తెలంగాణ ఏర్పడి 12వ సంవత్సరంలోకి వచ్చామని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. దేశంలో ఆదర్శంగా నిలిచేలా.. ముందుకు సాగుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇకనైనా న్యాయం చేయండి

## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు బత్తుల సోమయ్య వినతి

ఖమ్మం , మే 2 ( వాయిస్ టుడే ): మేము ఉద్యమకారులం.. కేసీఆర్ బాధితులం.. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి.. కేసీఆర్ పతనానికి మేమే కారణం..

మీ బాధితులం కావాలనుకోవడం లేదు..

అమరవీరుల స్థూపం వద్ద ఉద్యమకారులకు ఘన నివాళి..

తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి భట్టికి వినతి

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో ఖమ్మంలోని అమరవీరుల స్థూపం దగ్గర ఘన నివాళులర్పించారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ...



వేల మంది విద్యార్థుల ప్రాణ త్యాగమే నేటి తెలంగాణ రాష్ట్రం, కానీ గత 12 ఏళ్లుగా ఉద్యమ కారుల కుటుంబాలకు చేసింది ఏమి లేదు.., కేవల పది కేజీల పూలు జల్లి నివాళులర్పించి, చేతులు దులుపుకుంటున్నారు. ఒక్కప్పుడు నిధులు, నీళ్లు, నియామకాల కోసం.., మాత్రమే కాదు.. పరాయి పాలన నుంచి విముక్తి కోసం పోరాటం చేశామని అన్నారు. కానీ నేడు స్వ రాష్ట్రంలో సొంత పాలకులపై హక్కులు సాధించుకునేందుకు అడుక్కునే పరిస్థితి దాపురించిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలను పోగొట్టుకున్న తల్లుల ఘోష గత ప్రభుత్వానికి వినిపించలేదు.., వాళ్ళ ఉషారు తగిలి ఆ ప్రభుత్వం నామరూపాలు లేకుండా పోయిందని అన్నారు. తెలంగాణ ఇచ్చారని.., ఉద్యమకారుల ఆవేదన అర్థం చేసుకుంటారని.., ప్రతి ఊరు తిరిగి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నామని అన్నారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో మీనమేషాలు లెక్కపెడుతున్నారు. తెలంగాణలో దోచుక్కున డబ్బు విదేశాల్లో ఎక్కడ దాచుకుంటున్నారో ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, గత పాలకులు అలా చేస్తే.., ప్రస్తుత పాలకులు అందాల పోటీల పేరుతో వేల కోట్ల రూపాయలు ఎవరి పాలు చేస్తున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. గత పదేళ్లు వెలమ దొరలు పాలించి దోచుకున్నారు.., నేడు రెడ్డి దొరలు అదే బాటలో ప్రయాణం చేస్తున్నారని ఆరోపించారు. ఖమ్మం జిల్లాకు త్రి మూర్తుల్లాంటి ముగ్గురు మంత్రులు ఉన్నారని ఆశపడ్డాం..,, కానీ మా ఆశలు అడియాశలు చేస్తున్నారని సోమయ్య అన్నారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా.., ఎన్నడూ కూడా ఉద్యమ కారుల గురించి ఆలోచన చేసిన పాపాన పోలేదని, వాళ్ళ కుటుంబాలను పలకరించిన పాపాన పోలేదని ఆరోపించారు. గొప్పలు చెప్పుకోవడానికి పరిమితమవుతున్నారేతప్పా.., మా ఆవేదన అర్థం చేసుకోవడం లేదని బత్తుల సోమయ్యా అగ్రంహం వ్యక్తం చేశారు. ఎప్పుడూ మాట్లాడినా 6 గ్యారెంటీల గురించే తప్పా.. ఉద్యమకారుల గురించి వాళ్ళ నోటి నుంచి ఒక్క మాట కూడా రాలేదని అన్నారు. ఎంత సిగ్గు చేటు.. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ఇప్పటికైనా ఒక ప్రకటన చేయక పోతే మరో ఉద్యమానికి ఖమ్మం నుంచే నాంది పలుకుతామని హెచ్చరించారు. ఉద్యమాలు మాకు కొత్త కాదని, అమరవీరుల సాక్షిగా శభధం చేశారు.

**ఉపముఖ్యమంత్రి వినతి...**

అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను సోమయ్య ఆధ్వర్యంలో కలిశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వినతి పత్రం అందజేశారు. దీనికి భట్టి సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సోమయ్య తెలంగాణ ఉద్యమంపై రాసిన పుస్తకాన్ని ఉప ముఖ్యమంత్రి కి అందజేశారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన తహశీల్దార్ సునీతా ఎలిజబెత్



ముదిగొండ మండలం జూన్ 2 వాయిస్ టుడే : ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ అనంతరం తెలుగు తల్లి చిత్ర పటానికి సిబ్బందితో కలిసి పూల మాలలు వేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిద్ధికై తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అంకితమిచ్చిన అమరవీరులకు,ఉద్యమకారులకు శతకోటి వందనాలు తెలియజేస్తూ రెవిన్యూ,పోలీస్ సిబ్బందితో కలిసి తెలంగాణ అమర వీరులకు రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు.

## గంగమ్మ తల్లి ఆశీస్సులతో సమాజం సుభిక్షంగా ఉండాలి

### బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్



హుజూర్ నగర్ జూన్ 2( వాయిస్ టుడే ప్రతినిధి): గంగమ్మ తల్లి ఆశీస్సులతోసమాజం సుభిక్షంగా ఉండాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్ ఆధ్వర్యంలో మాధవరాయనిగూడెంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి గంగమ్మ తల్లిని దర్శించుకుని పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మాధవరాయనిగూడెంలో యాదవ సామాజిక వర్గం ఆధ్వర్యంలో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే గంగమ్మ జాతర గ్రామంలో అన్ని వర్గాల వారు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఒకరినొకరు ఆప్యాయంగా పులకరించుకుంటూ బందు మిత్రులతో కలిసి చేసుకునే విధానం. గ్రామ ఐక్యతకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, మర్రిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కడియం అశోక్, గౌరవ సలహాదారులుమేకల సైదయ్య, పట్టణ 27 వార్డ్ ఇంచార్జ్ శెట్టి శ్రీనివాస్ 2వ వార్డు ఇన్చార్జి కొత్తూరి బ్రహ్మచారి, కర్నే కృష్ణ, వేముల అఖిల్, నరసింహారావు పాల్గొన్నారు.



## టీఎస్ సీడ్ విత్తనాల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 2 : నిర్మల్ రూరల్ మండలం చిట్యాల్ గ్రామంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి టీఎస్ సీడ్ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించి జిలుగు, సహా తదితర విత్తనాలను రైతులకు అందజేశారు. రైతులు మేలు రకమైన విత్తనాలను నాటి లబ్ధి పొందాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులను అన్ని విధాల ఈ ప్రభుత్వం మోసగిస్తుందని, వడ్ల కొనుగోలు లో గత ప్రభుత్వం మాదిరి ఈ ప్రభుత్వం కూడా దోపిడీకి పాల్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, జమాల్, సరికెల గంగన్న, మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, నాయకులు అనిల్, సత్యం చంద్రకాంత్, మౌలానా, సాయిరెడ్డి, హుస్సేన్, రమేష్ తో పాటు పాల్గొన్నారు.

## కామాక్షి క్లినిక్, మెడికల్ స్టోర్ ప్రారంభించిన ఎమ్మెల్యే



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-02వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని కామాక్షి క్లినిక్, మెడికల్ స్టోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల ప్రాంత నిరుపేద ప్రజలకు వైద్య సేవలు అనుగుణంగా ఉంటుందని, ప్రజారోగ్య సంరక్షణ కోసం క్లినికులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. అనంతరం కామాక్షి క్లినిక్ కోడూరి రమేష్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్, క్లినిక్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట మోజులో గొలుసు దొంగగా మారి..

## పోలీసులకు అడ్డంగా చిక్కి జైలు పాలైన వైనం

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-02వాయిస్ టుడే: పేకాట మోజులో డిగ్రీ విద్యార్థి అప్పుల పాలై దొంగగా మారి జైలు పాలయ్యాడు. తల్లిదండ్రులు కష్టపడి పిల్లలను చదివిస్తుంటే వారు చెడు వ్యసనాలకు బానిసలుగా మారి అప్పుల ఊబిలో కూరుకుపోయి అప్పులు తీర్చలేక ఏమి తోచని స్థితిలో దొంగలుగా మారి జీవితాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల్ల రహదారిలో మామిడి పండ్లు అమ్ముతున్న ఓ మహిళ మెడలోని పుస్తెల తాడును దొంగలించి పోలీసులకు అడ్డంగా దొరికి జైలు పాలయ్యాడు ఓ డిగ్రీ విద్యార్థి. సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం గట్టేపల్లి శివారులోని ఓ మామిడి తోటను లీజుకు తీసుకున్న ఏలేని శ్రీనివాస్ తమ తోటలోనీ మామిడి పండ్లను శ్రీనివాస్ చెల్లి రామినేని రమ్య ఇరవై ఎనిమిది సంవత్సరాలు మే నెల ఇరవై ఎనిమిది తేదీన తోట సమీపంలో మధ్యాహ్నం మూడు గంటల సమయంలో విక్రయిస్తుండగా




కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామానికి చెందిన కాల్వ రాజు ఇరవై ఒకటి సంవత్సరాలు అటుగా తన ద్విచక్ర వాహనంపై వెళుతూ ఒంటరిగా ఉన్న మహిళను గమనించి మామిడి పండ్లు కొనుగోలు చేస్తున్నట్లుగా వ్యవహరించి జనసంచారం లేకపోవడంతో మహిళ మామిడి పండ్లు తూకం వేస్తున్న క్రమంలో ఆమె మెడలో ఉన్న రెండు తులాల పుస్తెల తాడును అపహరించి ద్విచక్ర వాహనంపై పారిపోయినాడు. రాజు డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ పేకాట ఆడి దాదాపు లక్ష రూపాయల వరకు అప్పు అయ్యాడని అప్పు తీర్చే మార్గం లేకపోవడంతో తమ గ్రామంలో ఏదైనా నేరానికి పాల్పడితే దొరికి పోతానని గతంలో పెద్దపల్లి లో సైతం ఓ మహిళ మెడలో రెండు తులాల బంగారు చైను ను దొంగలించిన అనుభవంతో సుల్తానాబాద్ శివారులో దొంగతనానికి పాల్పడ్డాడని తెలిపారు. రమ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఎస్సై ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ మహేందర్, కానిస్టేబుల్స్ రమేష్, రాజ్ కుమార్, అరుణ్ కుమార్ , వేణు, కాల్వ శ్రీరాంపూర్ కానిస్టేబుల్ సదానందం, పొత్కపల్లి ఏఎస్ఐ రత్నాకర్, హెడ్ కానిస్టేబుల్ కిషన్, బృందంగా ఏర్పడి సిసి కెమెరాల సహాయంతో దొంగను పసిగట్టారు. ఆదివారం కోమండ్లపల్లి శివారులో సాయంకాలం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా కాల్వ రాజు ను పోలీసులను గమనించి అనుమాన స్పదంగా వ్యవహరించడంతో రాజు ను అదుపులోకి తీసుకొని విచారించగా దొంగలించిన పుస్తెల తాడును కరీంనగర్ లో విక్రయించేందుకు వెళుతున్నట్లుగా పేర్కొన్నాడని తెలిపారు. అదుపులోకి తీసుకున్న రాజును రిమాండ్‌కు తరలించనైనది.

## మున్సిపల్ లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-02వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయం లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.స్థానిక మున్సిపల్ కార్యాలయం తో పాటు కార్యాలయం ముందు జాతీయ జెండాని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ ఎగురవేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీమొద్దీన్, నాయకులు బిరుదు కృష్ణ, వార్డ్ ఆఫీసర్లు, ఆర్పీలు, ఆశ వర్కర్లు,కార్యాలయ సిబ్బందితోపాటు పలువురు పాల్గొన్నారు..

## జె డ్ పి పి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 2: కొత్తగూడెం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జెడ్పీ ప్రత్యేకాధికారి జితేష్ వీ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపన అనంతరం జిల్లా ప్రజలకు, జెడ్పీ ఉద్యోగులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీ పని తీరు చాలా బాగుందని ప్రశంసించిన కలెక్టర్ ప్రజలకి మరిన్ని సేవలు చేరువ చేసేందుకు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో బి. నాగలక్ష్మి, డిప్యూటీ సీఈవో కే. చంద్రశేఖర్, పీ ఆర్ ఈ ఈ శ్రీనివాస్, సూపరింటెండెంట్లు కే.అరుణ, వీ బీ వీ కే ప్రసాద్, జెడ్పీ సిబ్బంది, పీ ఆర్ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 2: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం,రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని అన్నారు.తెలంగాణ పోరాటం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నుండే మొదలైందని గుర్తు చేశారు.ప్రశాంత వాతావరణం,శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని,దానికనుగుణంగా అధికారులు,సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు,కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని కోరారు.అన్ని రంగాల్లోనూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచే విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్,కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఇతర పోలీస్ అధికారులు,జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు,సిబ్బంది హాజరయ్యారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఏఆర్ విభాగ అధికారులు సిబ్బంది సమక్షంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.

# కడదాక కమ్యూనిస్టుగా'.. తాయారమ్మ

**మహిళా సంఘంలో నిబద్ధతతో పనిచేశారు**

**ఆమెతో పాటు కుటుంబమంతా పార్టీకి అంకితమవ్వడం అందరికీ ఆదర్శం :సంస్మరణ సభలో వక్తలు**

హైదరాబాద్ ,జూన్ 2(వాయిస్ టుడేప్రతినిధి వైవి): సామాన్య మహిళగా ఉంటూ చనిపోయేదాకా కమ్యూనిస్టుగా జీవించిన 'కేఏఎం తాయారమ్మ' అందరికీ ఆదర్శమని వక్తలు రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు,సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. ఆదివారం హైదరాబాద్ బాగ్‌లింగపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేఏఎం తాయారమ్మ సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి సీపీఐ(ఎం) ముఖ్యనేతలు,నాయకులు నివాళు లర్పించారు.పార్టీ జిల్లా నాయకులు వి.కామేష్ బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో మధు మాట్లాడుతూ.. తాయారమ్మ..కడదాక కమ్యూనిస్టు విలువలు,సిద్ధాంతంతో జీవించారన్నారు.తీవ్ర అనారోగ్య పరిస్థితులు ఎదురవ్వడంతో మృతి చెందారన్నారు.

ప్రపంచంలో,దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం బాగా దెబ్బతింటోందని,ఈ సందర్భంలో ప్రస్తుత పరిస్థితులను అర్థం చేసుకొని..తాయారమ్మ ఏ రకంగానైతే తన ఆశయాన్ని సాధించడం కోసం పట్టుదలతో కృషి చేస్తూ వచ్చారో..ఆ పట్టుదలను మనమంతా ప్రదర్శించాల్సిన అవసరముందన్నారు. అమెరికాలో ప్రజావ్యతిరేక విధానాలకు నిరసిస్తూ..అక్కడి ప్రజలు ఉద్యమిస్తున్నారన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగంలో 2.5లక్షల ఉద్యోగులను తొలగించారనీ,పన్నులు,విద్యా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు పెద్దఎత్తున ఆందోళన చేస్తున్నారన్నారు.మరోవైపు మోడీ సర్కారు పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ..వారి అంతు చూస్తామని ప్రకటిస్తే..అన్ని వర్గాల ప్రజలు,పార్టీలు మద్దతు ఇచ్చాయని గుర్తుచేశారు.

కానీ ఒక్కసారిగా సీజ్ ఫైర్ ప్రకటించడంపై అంతా విస్మయం వ్యక్తం చేశారన్నారు.పహల్గాం దాడి,అనంతర పరిణామాలపై పార్లమెంట్ సమావేశాలు పెట్టాలని



కోరుతుంటే..ఆ సభ్యులను విదేశాలకు తిప్పుతున్నారని విమర్శించారు. తెలుగు రాష్ట్రాల్లోనూ రాజకీయ పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయనీ,దీనికనుగుణంగా మనమంతా కుటుంబాలతో సహా నిలబడి ఉద్యమంలో పాల్గొనటం ద్వారా తాయారమ్మకు సరైన నివాళులర్పించడమవు తుందన్నారు.పెనన్షర్ల సంఘం జాతీయ నాయకులు ఎంఎన్ రెడ్డి మాట్లాడుతూ..పోస్టల్ ఉద్యమంలో తాయారమ్మ భర్త ముత్యాలుతో కలిసి దాదాపు 5 దశాబ్దాలు పనిచేశానన్నారు. కలిసి పనిచేసే చోట కుటుంబం,పిల్లలు గురించి పట్టించుకోలేదన్నారు.

అయినప్పటికీ తాయారమ్మ పార్టీకి,మహిళా ఉద్యమానికి అంకితమై పనిచేయడం ఆదర్శనీయమన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. తాయారమ్మ జీవిత చరమాంకం వరకు కమ్యూనిస్టుగా బతికారన్నారు.సమాజంలో మార్పు కోసం ఎవరో ఒకరు పనిచేస్తేనే కష్టమనుకుంటున్న తరుణంలో తన కుటుంబమంతా కమ్యూనిస్టు పార్టీ కోసం పనిచేయడం గొప్ప విషయమన్నారు. తాయారమ్మ మరణించిన తర్వాత మృతదేహాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి ఇచ్చి ఆదర్శంగా నిలిచారన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం..కార్పొరేట్ సంస్థలకు, ఫ్యూడల్ భావాలు,కులవ్యవస్థకు అనుకూలంగా,మతోన్మాద రాజకీయాలు పెంచి పోషిస్తున్నదని తెలిపారు. దేశంలో ఒక్క శాతం ఉన్న కార్పొరేట్ సంస్థల చేతుల్లో 40 శాతం సంపద ఉంటే..50 శాతంగా ఉండే అట్టడుగువర్గాల ప్రజల చేతుల్లో 3 శాతమే సంపద ఉందన్నారు.ఆపరేషన్ కగార్ పేరిట అటవీ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకు మావోయిస్టులను, అమాయక ఆదివాసీలను చంపుతున్నారన్నారు.

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు టి.జ్యోతి మాట్లాడుతూ..ప్రజా,మహిళా సంఘంలో నిబద్ధతతో తాయారమ్మ పనిచేశారన్నారు.

సామాన్య స్త్రీగా భర్తకి చేదోడుగా ఉంటూ ప్రజాసంఘం,పార్టీలో పనిచేసే కార్యకర్తలందరికీ నిరంతరం భోజనాలు,తదితర సౌకర్యాలు కల్పిస్తూ మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు.పార్టీ నాయకురాలు హేమలత ప్రోత్సాహంతో ఏపీలోని బందర్‌లో ప్రారంభమైన తాయారమ్మ ప్రజా ప్రస్థానం..

హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత కూడా కొనసాగించిందన్నారు.చివరికి మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా తన మృతదేహాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి డొనేట్ చేయాలని కుటుంబ సభ్యులను కోరటం..మనందరికీ ఆదర్శమన్నారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య మాట్లాడుతూ.. త్యాగాలకు సమాజం పట్ల సరైన అవగాహనకు నాయకులు కావాల్సిన అవసరం లేదని,ఎవరైనా చేయొచ్చని తాయారమ్మ చేసి చూపించారన్నారు.

తాయారమ్మ కుటుంబం మొత్తం ప్రజా ఉద్యమంతో మమేకం కావటం చిన్న విషయం కాదన్నారు.అనంతరం సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు డీజీ నరసింహారావు,పార్టీ హైదరాబాద్ జిల్లా మాజీ కార్యదర్శి పీఎస్ఎన్ మూర్తి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) హైదరాబాద్ జిల్లా మాజీ కార్యదర్శులు ఎం.శ్రీనివాస్,ఎస్వీకే కార్యదర్శి వినయ కుమార్,హైదరాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగలక్ష్మి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.శ్రీనివాస్ రావు,వివిధ రంగాల నాయకులు,కార్యకర్తలు,తాయారమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగళం - మనస్వరం

హైదరాబాద్
మంగళవారం, 3 జూన్ 2025

# సింగరేణి ఆధ్వర్యం లో ప్రకాశం స్టేడియం నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 2: కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు సింగరేణి ఆధ్వర్యం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు – 2025 ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరేణి ఛైర్మన్%ఐ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఎస్%ఐ%పిసి సిబ్బంది, స్కౌట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, ముఖ్య అతిథి సింగరేణి ఛైర్మన్%ఐ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని తెలంగాణా గీతాన్ని ఆలపించారు. అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి , తెలంగాణ తల్లి విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ప్రకాశం స్టేడియం నుండి కొత్తగూడెం బస్ స్టాండ్ సెంటర్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు తెలంగాణ రన్ నిర్వహించి సింగరేణి ఛైర్మన్%ఐ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో అమరులైన తెలంగాణ వీరులకు నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా సింగరేణి ఛైర్మన్%ఐ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఆయన మాట్లాడుతూ ప్రియమైన సింగరేణి అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, గుర్తింపు ప్రాతినిధ్య సంఘం నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పట్టణ ప్రజలు సంస్థ ప్రగతికి ప్రతి నిత్యం తమ వార్తల ద్వారా తగిన గుర్తింపును, ప్రోత్సాహాన్ని అందిస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు పాల్గొంటున్న అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు –2025 సందర్భంగా సింగరేణి సంస్థ తరఫున నా యొక్క హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

సోమవారం ఎంతో ఘనంగా జరుపుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి విచ్చేసిన అతిథులు, గుర్తింపు ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు, మీడియా ప్రతినిధులు, హాజరైన ప్రతి ఒక్కరికీ నా యొక్క హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆరు దశాబ్దాల పాటు కొనసాగిన అలుపు లేని పోరాటంలో, తమ సర్వస్వం ధారపోసి, ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు మనందరి తరఫున ఘన నివాళులు అర్పిస్తున్నాను. మన సింగరేణి కార్మికులు కూడా రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని, తమ వంతు బాధ్యత నిర్వహించారు. ఈ సందర్భంగా మన సింగరేణీయులకు కూడా అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

29వ రాష్ట్రంగా ఏర్పడిన మన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ అనేక రాష్ట్రాల కన్నా ముందు నిలబడుతోంది. తెలంగాణ కొంగు బంగారమైన మన సింగరేణిని కూడా జాతీయస్థాయిలోనే కాక అంతర్జాతీయ స్థాయి కంపెనీగా నిలపడం కోసం రాష్ట్ర ప్రభుత్వ దిశానిర్దేశంలో అనేక కొత్త ప్రణాళికలు రూపొందించి అమలు చేయడం జరుగుతుంది.

ఈ శుభ సందర్భంగా మన సింగరేణి భవిష్యత్తు గురించి, అభివృద్ధి గురించి మనం ఇప్పుడు ఎదుర్కొంటున్న కొన్ని సవాళ్ల గురించి, మన బాధ్యతల గురించి,మీతో కొన్ని విషయాలు పంచుకోవాలని అనుకుంటున్నాను.

మీ అందరికీ తెలుసు, మన సింగరేణి సంస్థ ఆరు జిల్లాల్లో 12 ఏరియాల్లో, 39 గనుల్లో 41 వేల మంది కార్మికులతో ఏడాదికి సుమారు 700 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి రాష్ట్రంలో ఉన్న అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకి సరిపడ బొగ్గును అందిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం వారు నిరంతరాయంగా విద్యుత్తును అందించటంలో మన సింగరేణి పాత్ర ఎంతో ఉంది. మన రాష్ట్రానికే కాదు పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర , కర్ణాటక రాష్ట్రాల్లో ఉన్న దాదాపు 20 పెద్ద విద్యుత్ సంస్థలకు మనం బొగ్గు అందిస్తున్నాం. అట్లాగే మరో రెండు వేల చిన్న పరిశ్రమలకు కూడా బొగ్గు అందిస్తున్నాం. ఈ విధంగా మన సంస్థ రాష్ట్ర సేవలో, దేశ సేవలో తరిస్తూ వస్తోంది. ఇది మనందరికీ ఎంతో గర్వకారణం. 136 సంవత్సరాలుగా మనం బొగ్గు తవ్వుతూ వస్తున్నాం కాబట్టి, సింగరేణికి లీజు కలిగి ఉన్న బొగ్గు బ్లాకుల్లో బొగ్గు నిల్వలు దాదాపుగా తగ్గిపోతున్నాయి. ఇంకా 1,633 మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే మిగిలి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎక్కడ బొగ్గు ఉన్నా అది సింగరేణిదే, సింగరేణి తవ్వి తీయాల్సిందే అని అనుకునేవాళ్ళం. కానీ ఇప్పుడు అలా వీలు కాదు. బొగ్గు పరిశ్రమలో చాలా మార్పులు వచ్చాయి. అవి మనందరికీ తెలియాలి.



## తృటిలో తప్పిన ప్రమాదం

**మల్లె చెట్టు చౌరస్తాలో కాంక్రీట్ మిషన్ అదుపుతప్పి ప్రజలపైకి దూసుకెల్లడం**

**జాతీయ రహదారి అధికారుల నిర్లక్ష్యం**

వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 3 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు సాయంత్రం జాతీయ రహదారుల పాలన నేపథ్యంలో కాంక్రీట్ మిషన్ అద్భుతప్పి ప్రజలకు పైకి దూసుకెళ్లింది దాన్ని ఎదురుగా ఉన్న బార్కెట్ల మీది నుంచి వెళ్లడంతో ప్రజలు తొందరగా మేల్కొని రోడ్డుకు దూరంగా జరిగారు దీంతో ప్రజలకు ప్రమాదం తప్పింది కానీ ముందు ముందు ప్రమాదం పొంచి ఉంది ప్రజలకు ఇబ్బంది కలగకుండా అధికారులు తొందరగా పనులు జరిగేటట్టు చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు రహదారి పనుల నేపథ్యంలో ప్రమాదం ఎప్పుడు వస్తుందో తెలియకుండా ఉంది అధికారులు తెరవ తీసుకొని డ్రైనేజీ వాళ్ళు తొందరగా పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యంగా కలగకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు అంతేకాకుండా మల్లె చెట్టు చౌరస్తాలో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని పురపాలక సిబ్బందిని ఆ ప్రాంతంలో నియమించి ప్రమాదాలు మరియు అక్కడున్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు

## ఘనంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఎగరవేసిన పురపాలక సంఘ కమిషనర్ టి మల్లికార్జున గౌడ్**



వాయిస్ టుడే ప్రతినిధి మే 3 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు హుస్నాబాద్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కమిషనర్ టీ మల్లికార్జున్ అధ్యక్షతన గాంధీ విగ్రహం వద్ద, పురపాలక సంఘ కార్యాలయంలో పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. సి డి ఎం ఏ ఆదేశాల ప్రకారం 100 రోజుల కార్యచరణ కార్యక్రమాలలో భాగంగా పట్టణ పరిశుభ్రత కోసం ప్రతిజ్ఞ చేయడం జరిగింది.మరియు పురపాలక సంఘం నుండి గాంధీ చౌరస్తా వద్దకు స్వచ్ఛతపై స్లొగన్స్ చేస్తూ ర్యాలీ చేయడం జరిగింది.మరియు పురపాలక సంఘ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులకు, పుర ప్రముఖులకు, మున్సిపల్ అధికారులకు, ఆఫీస్ సిబ్బందికి, శానిటేషన్ సిబ్బందికి, మెప్మా రిసోర్స్ పర్సన్స్ కి వంద రోజుల కార్యక్రమాలలో చేసే కార్యక్రమాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, మేనేజర్ సంపత్ రావు , సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, శానిటేషన్ సిబ్బంది మరియు వాటర్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

## సౌకర్యాలు కల్పించడం అభినందనీయం

**మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు**



రాయికల్ (వాయిస్ టుడే): ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలకు వచ్చే రోగులకు సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. సోమవారం రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కాటి పెల్లి రాంరెడ్డి అందించిన స్టాండ్ ఫ్యాన్,తాటిపాముల వెంకటి కుమారులు అందించిన వీల్ చెర్ ను హాస్పిటల్ కు అందించారు.అనంతరం దాతలను వైద్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ డాక్టర్ వోడ్నాల శశికాంత్ రెడ్డి,వైద్యులు వోడ్నాల రజిత,అనిల్, శ్రీకాంత్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ జడ్ సీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి కడుకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,లయన్స్ సభ్యులు ఏద్దండి దివాకర్, కట్కాకం కళ్యాణ్, కొత్తపెల్లి రంజిత్,బొడగం అంజిరెడ్డి,బెక్కం తిరుపతి,సాంబారు శ్రీనివాస్,ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్,స్టాఫ్ నర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు.**



వాయిస్ టుడే న్యూస్, జూన్ 02 మేడిపల్లి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ కార్యాలయం లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొని, అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు జెండా ఆవిష్కరణ ఆవిష్కరించి, అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. స్వయం సేవక సంఘాలు, సీనియర్ సిటిజెన్, మున్సిపల్ సిబ్బంది తో కలిసి ర్యాలీ పాల్గొన్న మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి గారు, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, మరియు కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నగర పాలక సంస్థ పెద్దలు,కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, మహిళ నాయకురాళ్లు,మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందడంలేదు

**ఇందిరమ్మ ఇండ్లు**

**రాజీవ్ యువ వికాసం అర్హులకే ఇవ్వాలి.**

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ డిమాండ్.**

వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 3 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో రెవంత్ రెడ్డి ప్రజా పాలనలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు రాజీవ్ యువ వికాసం వంటి సంక్షేమ పథకాలు పేదలకు అందడం లేదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు. సోమవారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని గడిపె మల్లేశ్ ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధనకోసం అనేక పోరాటాలు ఉద్యమాలు జైల్ల పాలై సాధించుకున్న యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు, మెట్ట ప్రాంతాలకు నీళ్ళు నిధులు అందడం లేదని సంక్షేమ పథకాలు పేదలకు అందించడంలో పాలకులతో పాటు సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని గత బిఆర్ఎస్ పాలనలొ ఇలాగే జరిగి నేడు అధికారం కోల్పోయారని కాంగ్రెస్ ప్రభుత్వం అదే కోవలో పనిచేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన తీరు మేరుగుపడి సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, నిరుపేదలకు ఇంటి స్థలాలు రాజీవ్ యువ వికాసం వంటి సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించేందుకు ఎన్నికల హామీలు ముఖ్యమంత్రి ఎనుముల రెవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారుల కోసం 6 గ్యారంటీల అమలులో భాగంగా వెంటనే అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలలో పాల్గొన్న డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ

హుజూర్ నగర్ జూన్02( వాయిస్ టుడే ప్రతినిధి): సోమవారం నాడు హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ మున్సిపల్ కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయంలో ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాల్లో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ పాల్గొని ప్రభుత్వ అధికారులతో మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి జాతీయగీతం ఆలపించారు తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరులకు జోహార్లు అర్పించారు తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ప్రసంగిస్తూ నిధులు నీళ్లు నియామకాల కోసం తెలంగాణ ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న రాష్ట్రం 11 ఏళ్లు పూర్తిచేసుకుని 12వ సంవత్సరంలో అడుగుపెడుతుందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను ఆవేదనను అర్థం చేసుకొని ఎన్ని అవాంతరాలు ఎదురైనా లెక్కచేయకుండాప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు కళాకారుల కన్నీళ్లు



రాయికల్ (వాయిస్ టుడే) తెలంగాణ తెచ్చుకుని 11 ఏళ్లు గడిచిన రాష్ట్ర సాధన కోసం ఎన్నో ధూంధాం వేదికలపై పాటలు పాడి దీక్షలు చేసి కాలికి గజ కట్టుకొని రాష్ట్ర సాధన పోరులో ముందు వరుసలో ఉండి కొట్లాడిన మా ఉద్యమ కళాకారులకు కన్నీళ్లే మిగిలాయి. రాష్ట్ర సాధనలో చదువును భార్య పిల్లలను అందర్నీ వదిలి సమయాన్ని కోల్పోయాము పాటే ప్రాణంగా ఆటే ఊపిరిగా బ్రతుకుతున్నాము. మాలాంటి వాళ్లకు తెలంగాణ రాష్ట్రం వస్తే బ్రతుకు బాగుపడుతుందని ఎన్నో కలలు కంటే ఇప్పటికి కూడా ఆదుకునే వారు కరువయ్యారు. కొందరికి సంబరం అయితే ఎందరికో బాధని కలిగిస్తుంది. ఇకనైనా ఉద్యమ కళాకారులను ఆదుకోవాలని కోరుతున్నాను. మరియు చాలామంది కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందుల్లో ప్రాణాలను కోల్పోయారు. అటువంటి పరిస్థితి మరొక ఉద్యమ కళాకారులకు రావద్దని ఆవేదన మరియు ప్రతి నియోజకవర్గం మండలంలో ఉద్యమ కళాకారులకు వచ్చే ఇందిరమ్మ ఇల్లు మరియు రాజు వికాసం లోన్ అందరికీ మంజూరు చేయవలసిందిగా స్థానిక అధికారులు నాయకులు ఆదుకోవాల్సిందిగా తెలంగాణ ఉద్యమ కళాకారులు జగిత్యాల జిల్లా అధ్యక్షులు గంగాధర్ నాయక్ కోరారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన న్యాయమూర్తి భవ్య



హుజూర్ నగర్ జూన్ 02( వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హుజూర్ నగర్ న్యాయస్థాన ప్రాంగణంలో తెలంగాణ తల్లికి పూజలు నిర్వహించి పోలీసుల నుం డి గౌరవ వందన స్వీకరించి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఇన్చార్జి జూనియర్ సివిల్ జడ్జి భవ్య ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం

హుజూర్ నగర్ జూన్ 02( వాయిస్ టుడే ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటిగా తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి అమరులకు నివాళులర్పించినారు అనంతరం టీచర్స్ కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరావు పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులు డాక్టర్ కె.ఎల్.ఎన్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ నేత కెసిఆర్ పోరాట%శీ% అమరుల త్యాగాలతో ఉద్భవించిందని కొనియాడారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ముసుగులో అప్పటివరకు ఉన్న హైదరాబాదు రాష్ట్రాన్ని ఈ ప్రాంత ప్రజల అబిష్టానికి వ్యతిరేకంగా ఆంధ్ర తో కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగుల ఉద్యోగాలను ఇక్కడి వనరులను ఆంధ్ర ప్రాంతానికి దోచిపెట్టి ఇక్కడి ప్రజలకు తీరని అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు 1969 లో తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన 369 విద్యార్థులను మలిదశ తెలంగాణ ఉద్యమంలో సుమారు 1500 మంది అమరుల బలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలను ఏకీకృతం చేయకపోతే తెలంగాణ రాష్ట్రం సిద్ధించేది కాదన్నారు కెసిఆర్ ఉద్యమ ఫలితంగా ఏర్పాటు అయిన తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పాలనలో రైతుబంధు రైతు బీమా 24 గంటల కరెంటు కళ్యాణ్ లక్ష్మి ఆసరా పింఛన్లు సీఎంఆర్ఎఫ్ సాయం కెసిఆర్ కిట్టు అమ్మఒడి గురుకుల పాఠశాలలు నూతన జిల్లాల ఏర్పాటు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగ నియామకాలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల్లో అగ్రభాగాన నిలిపారని ఉద్ఘటించారు నేడు తెలంగాణ రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలనలో అనాలోచిత న నిర్ణయాలతో రాష్ట్రంలో వ్యవసాయం రంగం ,పారిశ్రామిక రంగం ,విద్యారంగం తిరోగమనం వైపు ప్రయాణించడం వల్ల అనేక మంది రైతులు అసంఘటిత రంగ కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ రామిశెట్టి రాము, మాజీ సర్పంచులు గల్లా సైదులు అద్దంకి సైదీశ్వరరావు పల్లె నాగిరెడ్డి మాజీ ప్రజాప్రతినిధులు కామిశెట్టి వెంకటేశ్వర్లు రెక్కల శంబిరెడ్డి మండల నాయకులు సారెడ్డి భాస్కర్ రెడ్డి షేక్ అలీ గువ్వల వీరన్న భూక్య చంద్రమౌళి ,కట్టా సతీష్ సాతులూరి వెంకటేశ్వర్లు మల్లేపల్లి నరసింహారావు మాడుగుల పరుశురాం , పారేపల్లి నరసింహారావు, లక్క వెంకన్న, కోలపూడి చంటి, చంద్రగిరి రాము రాగి శ్రీనివాస చారి ,శ్రీకాకుళ శ్రీనివాస చారి, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు గండు సైదులు హుస్సేన్ మియా కృష్ణమోహన్ నరసింహారావు రాము శ్రీనివాస్ ముజీబ్ కిరణ్ ,తమ్మిశెట్టి జయరాం ,నాగ శేఖర్ రాజు, పంగ నరసింహారావు ,మేరీగా గురవయ్య ,ఇటు మల్ల మధు ,అమరోజు నాగరాజు ,ఎస్ కే రహీమా బేగం , అలవాల నరేష్ రాగిరాజశేఖర్ , ముంజంపల్లి నాగరాజు, దొంతగాని భాస్కర్ ,పల్లె సంతోష్ రెడ్డి , జక్కుల వెంకటేష్ జక్కుల వెంకటేష్ దగడ గోపి వినాయకరావు, పెద్ది పుష్ప, సయ్యద్ సైదా, పొదిల రాము ,కొరివి వీరయ్య ,పార్టీ నాయకులు గురువారెడ్డి ఇస్రాయిల్ నాగరాజు వీరబాబు మహమ్మద్ నాగేశ్వరరావు వేముల అఖిల్ ఎస్ కే బాల సైదా, పచ్చిపాల మైసయ్య చెడపంగు గోపి మామిడి వసంత్ తురక నరసింహారావు కోలపూడి విద్యాసాగర్ గొట్టే గోపాల్ , బుర్ర నరేష్ ,బానోతు నాగేందర్, లక్ష్మి ఎస్కే ముస్తఫాతదితరులు పాల్గొన్నారు